

RNI NO.TGTEL/25/A5224

జోర్దార్

JORDAR TELUGU DAILY ది తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం



కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 305 సోమవారం, నవంబర్ 23 2026 , పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com

తెలంగాణలో ప్రభుత్వ వైద్యం కుప్పకూలింది

పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం

◆ 67 శాతం వైద్యుల స్థానాలు ఖాళీ 25 జిల్లాల్లో జిల్లా ఆసుపత్రే లేదు

(హైదరాబాద్ జోర్దార్ ఆరోగ్య ప్రతినిధి) :పేదవాడికి ప్రభుత్వ ఆసుపత్రే దిక్కు అంటారు. కానీ తెలంగాణలో ఆ దిక్కే కరువైందని ఉన్నత న్యాయస్థానంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం తేల్చి చెబుతోంది.ప్రజల ఆరోగ్య హక్కు కోసం సహాయం చేయండి ప్రజలకు స్వచ్ఛంద సంస్థ తరపున దాఖలైన ఈ వ్యాజ్యం, రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థ దుస్థితిని కళ్ళకు కట్టినట్టు చూపుతోంది.

సమాచార హక్కు ద్వారా బయటపడిన చేదు నిజాలు

సంస్థ సమాచార హక్కు చట్టం ద్వారా తెప్పించుకున్న సమాధానాలే ప్రభుత్వ నిర్లక్ష్యానికి సాక్ష్యాలుగా నిలిచాయి.
తెలంగాణ వైద్య విధాన పరిషత్తు పరిధిలో మొత్తం 4343 వైద్యుల స్థానాలు ఉంటే, పనిచేస్తున్నది కేవలం 1429 మంది మాత్రమే. అంటే 2914 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అంటే 67 శాతం వైద్యుల కొరత.ఇది కేవలం సంఖ్య కాదు. ప్రతి ఖాళీ స్థానం వెనుక వందలాది మంది రోగుల ఆవేదన ఉంది.

జిల్లా ఆసుపత్రులే లేని జిల్లాలు

రాష్ట్రంలో 33 జిల్లాలు ఉంటే, జిల్లా ఆసుపత్రి ఉన్నది కేవలం 8 జిల్లాల్లో మాత్రమే. మిగిలిన 25 జిల్లాల్లో జిల్లా స్థాయి ఆసుపత్రే లేదు.ఉన్న 8 ఆసుపత్రుల్లో కూడా అత్యవసర చికిత్స విభాగం ఉన్నది కేవలం 2 చోట్ల మాత్రమే. రక్త నిల్వ కేంద్రం ఉన్నది 5 చోట్ల మాత్రమే.అత్యవసర పరిస్థితిలో రోగి ఎక్కడికి వెళ్లాలి? ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు.

కోఠి ఆసుపత్రిలో దయనీయ పరిస్థితి

హైదరాబాద్ కోఠిలోని జిల్లా ఆసుపత్రిలో 350 పడకలు ఉన్నాయి. కానీ ఒక్క అత్యవసర చికిత్స పడక కూడా లేదు. పసి



పిల్లల కోసం ప్రత్యేక చికిత్స పడకలు లేవు.
భారత ప్రజా ఆరోగ్య ప్రమాణాల ప్రకారం 10 అత్యవసర పడకలు, 6 పసిపిల్లల పడకలు ఉండాలి. కానీ ఉన్నది సున్నా. 20 పడకలకు ఒక్క సేవిక మాత్రమే ఉంది. నిబంధనల ప్రకారం 6 పడకలకు ఒక్క సేవిక ఉండాలి.రోగికి ఖాళీ పడక ఎక్కడ ఉందో తెలుసుకోవడానికి 24 గంటలూ పనిచేసే దూరవాణి వ్యవస్థ కూడా లేదు.

మణుగూరులో 78 శాతం వైద్యులు లేరు

మణుగూరు ప్రాంత ఆసుపత్రిలో 27 మంది వైద్యులు ఉండాలి. కానీ పనిచేస్తున్నది కేవలం 6 మంది మాత్రమే. 78 శాతం స్థానాలు ఖాళీ.
ఇలాంటి పరిస్థితిలో పేద రోగి ప్రాణం నిలబడుతుందా?

సర్వోన్నత న్యాయస్థానం తీర్పును కూడా పట్టించుకోలేదు

1996లోనే సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పింది. సకాలంలో చికిత్స అందించడం ప్రభుత్వ బాధ్యత. చికిత్స అందించలేకపోవడం అంటే జీవించే హక్కును కాలరాయడమే. 2022లో కూడా సర్వోన్నత న్యాయస్థానం వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆదేశించింది.
కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ తీర్పులను పట్టించుకున్న దాఖలాలు లేవు.

వ్యాజ్యంలో ప్రధాన కోరికలు

– భారత ప్రజా ఆరోగ్య ప్రమాణాలు 2022 ప్రకారం ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేయాలి
– అన్ని ఖాళీ వైద్యుల, వైద్య సిబ్బంది స్థానాలను వెంటనే భర్తీ చేయాలి
– ప్రతి ఆసుపత్రిలో అత్యవసర చికిత్స, రక్త నిల్వ, పసిపిల్లల చికిత్స సౌకర్యాలు కల్పించాలి
– ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి

ప్రభుత్వానికి ప్రశ్నలు

పేదవాడు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లలేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడే లేకపోతే ఎక్కడికి వెళ్లాలి?
కార్పొరేటు ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేసే స్థోమత పేదవాడికి ఉందా?
ఆరోగ్యం కోసం కేటాయింపులు ఎక్కడికి పోతున్నాయి?ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఆసుపత్రుల్లో ఎందుకు కనిపించడం లేదు?

ముగింపు

వైద్యం వ్యాపారం కాదు, ప్రజల హక్కు. వైద్యుడు లేని ఆసుపత్రి, మందులు లేని దుకాణం లాంటిది.
ఈ వ్యాజ్యం ఒక్క సంస్థది కాదు. తెలంగాణలోని ప్రతి పేద

ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు పాఠశాలకు ప్రచారం

చర్యలు తీసుకోవడంలో నిద్రపోతున్న విద్యాశాఖ

◆ వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చినా పట్టించుకోని ఉపాధ్యాయుడు భయపడుతున్నారా అధికారులు?

(హనుమకొండ జిల్లా జోర్దారు నిఘా బృందం) :హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడి వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సదరు ఉపాధ్యాయుడు ప్రభుత్వ సేవలో ఉంటూనే సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

ఆరోపణ ఏమిటి?

సామాజిక కార్యకర్తలు చెబుతున్న ప్రకారం, సదరు ఉపాధ్యాయుడు గతంలో ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టుబడ్డారనే ఆరోపణ ఉంది.సర్వీస్ నిబంధనలు లెక్క చేయకుండా అతను తన ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్భయంగా చేస్తున్నాడని విషయము అందరికీ తెలిసిందే...ఆ విషయంపై అప్పట్లోనే ఫిర్యాదు చేసినా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోలేదని వారు చెబుతున్నారు.ఇప్పుడు కూడా తన స్టేటస్ సందేశాల ద్వారా ఒక ప్రైవేటు పాఠశాలకు ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణ వినిపిస్తోంది.ప్రభుత్వ పాఠశా లలో పనిచేస్తూ, ప్రైవేటు విద్యా సంస్థకు ప్రచారం చేయడం సేవా నిబంధనలకు విరుద్ధం కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారమా?

ప్రభుత్వ సేవలో ఉండి, ప్రభుత్వ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం చేసే విధంగా స్టేటస్ సందేశాలు పెట్టడం తప్పు కాదా? అని సామాజికవేత్తలు నిలదీస్తున్నారు.తనను ఎవరేమీ చేయలేరనే ధీమాతో వ్యవహరిస్తున్నారనే ఆరోపణ కూడా వారి నుంచి వస్తోంది.

షోకాజ్ నోటీసులు ఏమయ్యాయి?

ఈ వ్యవహారంపై హనుమకొండ జిల్లా విద్యాధికారి వివరణ కోరుతూ పత్రం ఇచ్చారని సమాచారం.
అంతకు ముందు మండల విద్యాధికారి కూడా వివరణ కోరుతూ షోకాజ్ పత్రం ఇచ్చారని చెబుతున్నారు.కానీ ఆ పత్రాలకు సదరు ఉపాధ్యాయుడు సరిగా స్పందించలేదనే ఆరోపణ ఉంది. ఆ పత్రాలపై తదుపరి చర్య ఏమైందో అధికా రులు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.కొసమెరుపు ఏంటంటే సదరు సోకాజ్ పత్రాలు ఇస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు కానీ అధికారులు నిజానికి ఆ పత్రాలు ఇచ్చినట్టు కనిపించడం లేదు.. దీంతో సదరు ఉద్యోగికి భయం అనేది లేకుండా పోయింది

అధికారులు భయపడుతున్నారా?

సొమ్ము ఒకరి దగ్గర, సేవ మరొకరికి అనే విధంగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవడానికి జిల్లా అధికారులు భయపడుతున్నారని సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు.
అధికారుల మౌనమే ఉపాధ్యాయుడికి ధైర్యాన్ని ఇస్తోందా? అనే అనుమానం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

సదురు ఉపాధ్యాయుని తక్షణమే విదుల నుంచి తొలగించాలని డిమాండ్

ప్రభుత్వ సేవలో ఉండి సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడిని వెంటనే సేవ నుంచి నిలిపివేయాలని సామాజిక కార్యకర్త రాధాకృష్ణ డిమాండ్ చేశారు.విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు
తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వానికి ప్రశ్నలు

– వివరణ కోరుతూ ఇచ్చిన పత్రాలపై ఇంతవరకు ఏ చర్య తీసుకున్నారు?
– ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేయవచ్చా?
– సేవా నిబంధనలు సామాన్య ఉపాధ్యాయుడికి మాత్రమే వర్తిస్తాయా?
– పులుకుర్తి పాఠశాల విద్యార్థుల చదువు బాధ్యత ఎవరిది?

ముగింపు డిమాండ్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయుడే ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేస్తే, పేద విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది?ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ నిద్ర వీడి, స్పష్టంగా కనిపిస్తున్న సాక్ష్యాల్ ఆధారంగా అతనిపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి తద్వారా ఉపాధ్యాయ లోకానికి నిబంధనలు అతిక్రమిస్తే గట్టి చర్యలు తప్పవని ఒక గట్టి సందేశాన్ని ఇవ్వాలి... ఇలా ప్రభుత్వ ఉద్యోగులు అయ్యుండి ప్రైవేట్ వాణిజ్య

ప్రభుత్వ జీతం తీసుకుంటూ

ప్రైవేటు పాఠశాలకు ప్రచారం

◆ చర్యలు తీసుకోవడంలో నిద్రపోతున్న విద్యాశాఖ
◆ వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చినా పట్టించుకోని ఉపాధ్యాయుడు భయపడుతున్నారా అధికారులు?

(హనుమకొండ జోర్దార్ ప్రతినిధి) :హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడి వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సదరు ఉపాధ్యాయుడు ప్రభుత్వ సేవలో ఉంటూనే సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

ఆరోపణ ఏమిటి?

సామాజిక కార్యకర్తలు చెబుతున్న ప్రకారం, సదరు ఉపాధ్యాయుడు గతంలో ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టుబడ్డారనే ఆరోపణ ఉంది.సర్వీస్ నిబంధనలు లెక్క చేయకుండా అతను తన ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్భయంగా చేస్తున్నాడని విషయము అందరికీ తెలిసిందే...ఆ విషయంపై అప్పట్లోనే ఫిర్యాదు చేసినా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోలేదని వారు చెబుతున్నారు.ఇప్పుడు కూడా తన స్టేటస్ సందేశాల ద్వారా ఒక ప్రైవేటు పాఠశాలకు ప్రత్యేకంగా ప్రచారం చేస్తున్నారనే ఆరోపణ వినిపిస్తోంది.
ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ, ప్రైవేటు విద్యా సంస్థకు ప్రచారం చేయడం సేవా నిబంధనలకు విరుద్ధం కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారమా?

ప్రభుత్వ సేవలో ఉండి, ప్రభుత్వ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం చేసే విధంగా స్టేటస్ సందేశాలు పెట్టడం తప్పు కాదా? అని సామాజికవేత్తలు నిలదీస్తున్నారు.
తనను ఎవరేమీ చేయలేరనే ధీమాతో వ్యవహరిస్తున్నారనే ఆరోపణ కూడా వారి నుంచి వస్తోంది.

షోకాజ్ నోటీసులు ఏమయ్యాయి?

ఈ వ్యవహారంపై హనుమకొండ జిల్లా విద్యాధికారి వివరణ కోరుతూ పత్రం ఇచ్చారని సమాచారం.అంతకు ముందు మండల విద్యాధికారి కూడా వివరణ కోరుతూ షోకాజ్ పత్రం ఇచ్చారని చెబుతున్నారు.కానీ ఆ పత్రాలకు సదరు ఉపాధ్యాయుడు సరిగా స్పందించలేదనే ఆరోపణ ఉంది. ఆ పత్రాలపై తదుపరి చర్య ఏమైందో అధికారులు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.కొసమెరుపు ఏంటంటే సదరు సోకాజ్ పత్రాలు ఇస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు కానీ అధికారులు నిజానికి ఆ పత్రాలు ఇచ్చినట్టు కనిపించడం లేదు.. దీంతో సదరు ఉద్యోగికి భయం అనేది లేకుండా పోయింది

అధికారులు భయపడుతున్నారా?

సొమ్ము ఒకరి దగ్గర, సేవ మరొకరికి అనే విధంగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవడానికి జిల్లా అధికారులు భయపడుతున్నారని సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు.
అధికారుల మౌనమే ఉపాధ్యాయుడికి ధైర్యాన్ని ఇస్తోందా? అనే అనుమానం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

సదురు ఉపాధ్యాయుని తక్షణమే విదుల నుంచి తొలగించాలని డిమాండ్

ప్రభుత్వ సేవలో ఉండి సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడిని వెంటనే సేవ నుంచి నిలిపివేయాలని సామాజిక కార్యకర్త రాధాకృష్ణ డిమాండ్ చేశారు.విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు
తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వానికి ప్రశ్నలు

– వివరణ కోరుతూ ఇచ్చిన పత్రాలపై ఇంతవరకు ఏ చర్య తీసుకున్నారు?
– ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేయవచ్చా?
– సేవా నిబంధనలు సామాన్య ఉపాధ్యాయుడికి మాత్రమే వర్తిస్తాయా?
– పులుకుర్తి పాఠశాల విద్యార్థుల చదువు బాధ్యత ఎవరిది?

ముగింపు డిమాండ్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయుడే ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేస్తే, పేద విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది? ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ నిద్ర వీడి, స్పష్టంగా కనిపిస్తున్న సాక్ష్యాల్ ఆధారంగా అతనిపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి తద్వారా ఉపాధ్యాయ లోకానికి నిబంధనలు అతిక్రమిస్తే గట్టి చర్యలు తప్పవని ఒక గట్టి సందేశాన్ని ఇవ్వాలి... ఇలా ప్రభుత్వ ఉద్యోగులు అయ్యుండి ప్రైవేట్ వాణిజ్య

వంటగదిలో బొద్దింకలు + చీమలు నివారణకు సులభమైన చిట్కాలు!



ఇంట్లో ఎంత శుభ్రంగా ఉన్నా, వంటగదిలో బొద్దింకలు, చీమల బెడద చాలామందిని వేధిస్తుంటుంది. ఆహార పదార్థాలు, తేమ, చీకటి ప్రదేశాలు ఉండటం వల్ల ఇవి వంటగదిని తమ ఆవాసంగా మార్చుకుంటాయి. బొద్దింకలు, చీమల వల్ల ఆహారం కలుషితం కావడమే కాకుండా, వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. ఇంట్లో ఉండే సహజ సిద్ధమైన వస్తువులతోనే వీటిని సులభంగా తరిమికొట్టవచ్చు. వంటగదిలో బొద్దింకలు, చీమలు అడుగుపెట్టకుండా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. వంటగది ఎంత శుభ్రంగా ఉంచుకున్నా ఒక్కోసారి బొద్దింకలు, చీమలు కనిపిస్తుంటాయి. రాత్రివేళ వంటగదిలో లైట్లు వేయగానే బొద్దింకలు పరుగులు తీయడం, తీపి పదార్థాలు బయట పెడితే చీమలు గుంపులుగా చేరడం చాలామంది ఇళ్లలో కనిపించే సమస్యే. ముఖ్యంగా ఆహార పదార్థాలు ఉంచే డబ్బాల దగ్గర, సింక్ కింద, గ్యాస్ స్టవ్ మూలల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. ఎంత జాగ్రత్తగా ఉన్నా ఏదో ఒక మూల నుంచి వచ్చి చేరుతుంటాయి. చీమలు చక్కెర, బెల్లం వంటి తీపి పదార్థాల కోసం గుంపులుగా వస్తే.. బొద్దింకలు ఆహార వ్యర్థాలు, తేమ ఉన్న ప్రదేశాల్లో చేరి అక్కడే గుడ్లు పెట్టి వాటి సంఖ్యను పెంచుకుంటాయి. ఇవి ఆహార పదార్థాలపై తిరగితే క్రిములు వ్యాపించి ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వంటగదిలో వీటి ఆనవాళ్లు కనిపించిన వెంటనే అలర్ట్ కావాలి. ఖరీదైన కెమికల్స్ వాడకుండా కొన్ని సాధారణ చిట్కాలు, చిన్నపాటి జాగ్రత్తలతో వీటి బెడదను తగ్గించుకోవచ్చు. మరి ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం..వంటగదిలో ఆహార పదార్థాలను తెరిచి ఉంచితే చీమలు, బొద్దింకలు త్వరగా చేరుతాయి. వంట చేసిన తర్వాత మిగిలిన ఆహారాన్ని ఎక్కువసేపు బయట ఉంచకుండా మూత ఉన్న డబ్బాల్లో పెట్టాలి. చక్కెర, బెల్లం, పిండి, బియ్యం లాంటి పదార్థాలను గాలి చొరబడని డబ్బాల్లో స్టోర్ చేయాలి. ముఖ్యంగా తీపి పదార్థాలను ఎక్కడపడితే అక్కడ ఉంచకూడదు. ఆహార పదార్థాల వాసన బయటకు రాకుండా చూసుకుంటే కీటకాల రాకుండా కొంతవరకు అడ్డుకోవచ్చు.వంట చేసిన తర్వాత స్టవ్‌పై, కిచెన్ ప్లాట్‌ఫామ్‌పై పడిన ఆహారపు ముక్కలు, నూనె మరకలను వెంటనే తుడవాలి. నేలపై పడిన బియ్యం గింజలు, పిండి, చక్కెర వంటి పదార్థాలను అలాగే వదిలేయకూడదు. రాత్రి పడుకునే ముందు వంటగదిని శుభ్రం చేయడం అలవాటు చేసుకోవాలి. చెత్తబుట్టలో ఆహార వ్యర్థాలు ఎక్కువసేపు ఉంచకుండా రోజూ బయట వేయాలి. చెత్తబుట్టకు మూత తప్పనిసరిగా ఉండాలి.బొద్దింకలను వదిలించుకోవడానికి కలపాలి.

సాఫ్ట్‌వేర్ సంక్షోభానికి ఇవే కారణాలు.. పరిష్కార మార్గాలే లేవా?

ఐటీ రంగంలో ఉద్యోగాలు పోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన కారణం అయినప్పటికీ.. అది ఒక్కటి మాత్రమే కారణం కాదు. కొవిడ్ సమయంలో డిజిటల్ సేవలకు డిమాండ్ పెరగడంతో ఐటీ సంస్థలు భారీగా నియామకాలు చేపట్టాయి. ఆ తర్వాత ఈ డిమాండ్ తగ్గింది, అదే సమయంలో ఏఐ రాకతో పది మంది చేసే పనిని ఇద్దరు ముగ్గురే చేసే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఐటీ సంస్థలు ఉద్యోగాల్లో కోతలు విధిస్తున్నాయి. అయితే ఉద్యోగం పోతే ఒక కుటుంబం ప్రభావితం అవుతుందనే విషయాన్ని అందరూ గుర్తించాలి.సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగాలు పోవడానికి ఆర్టిఫిషిల్ ఇంటెలిజెన్స్‌నే అందరూ నిందిస్తున్నారు. కంపెనీలను తప్పుపడుతున్నారు. నిజానికి ఈ



పరిస్థితికి ఒక్క ఏఐ మాత్రమే కారణం కాదు. అనేక అంశాలు ఉద్యోగాల కోతపై ఒకేసారి ప్రభావం చూపుతున్నాయి. కొవిడ్ సమయంలో ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఆన్‌లైన్ వ్యాపారాలు, డిజిటల్ చెల్లింపులు, క్లౌడ్ సేవలు, ఇంటి నుంచి పని చేసే విధానం విస్తరించడంతో ఐటీ కంపెనీలు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్నాయి. అయితే కొవిడ్ ప్రభావం తగ్గిన తర్వాత డిజిటల్ సేవలపై ఖర్చులు సాధారణ స్థాయికి వచ్చాయి. అప్పట్లో పెంచుకున్న సిబ్బంది సంఖ్యను కొనసాగించడం కొన్ని కంపెనీలకు భారంగా మారింది. దీంతో అదనపు ఉద్యోగులను తగ్గించుకునే ప్రక్రియ ప్రారంభమైంది.తండ్రి ఆవేదనను చెరిపేస్తూ తనయుడి అరుదైన ఘనత.

విధి నిర్వహణలో కఠినత్వం

ప్రజాసేవలో మానవత్వం

● మొగుళ్లపల్లి ఎస్సై ముప్ప సురేష్‌పై మండల ప్రజల ప్రశంసలు



మొగుళ్లపల్లి,జోర్దార్ ప్రతినిధి:ఖాకీ దుస్తుల వెనుక క్రమశిక్షణతో పాటు మానవత్వం, సేవాభావం ఉంటాయని మొగుళ్లపల్లి ఎస్సై ముప్పు సురేష్ నిరూపిస్తున్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరిస్తూ మండల ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అక్రమ కార్యకలాపాల అరికట్టడం, రాత్రి గస్తీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.స్టేషన్‌కు వచ్చే బాధితులు, మహిళలు, వృద్ధులు, పేదల సమస్యలను ఓపికగా విని న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నారు. నేరస్తుల పట్ల కఠినంగా, బాధితుల పట్ల మానవత్వంతో వ్యవహరిస్తున్నారు. యువత గంజాయి, మత్తు పదార్థాలు, పేకాట వంటి వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఎస్సై ముప్పు సురేష్ నిబద్ధత, సేవాభావం పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయని మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఆయన మరిన్ని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.

ఉద్యోగులకు న్యాయం దూరం

సేవా న్యాయస్థానం [ట్రిబ్యునల్] లేకపోవడమే కారణం!

◆ తెలంగాణలో సేవా న్యాయస్థానాన్ని వెంటనే పునరుద్ధరించాలి

(హైదరాబాద్ జోర్దార్ న్యాయ ప్రతినిధి) :తెలంగాణ ఏర్పడక ముందు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సేవా సమస్యల కోసం ప్రత్యేక సేవా న్యాయస్థానం ఉండేది. నియామకం, పదోన్నతి, బదిలీ, జీతం, సెలవు, క్రమశిక్షణ చర్య, తొలగింపు వంటి అన్ని సేవా వివాదాలు అక్కడే త్వరగా పరిష్కారం అయ్యేవి.కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసి ఆంధ్రప్రదేశ్ పరిపాలన న్యాయస్థానం పరిధి నుంచి తెలంగాణను తొలగించాలని కోరింది. కేంద్రం 2016 సెప్టెంబరు 15న ప్రకటన జారీ చేసి తెలంగాణను ఆ న్యాయస్థానం పరిధి నుంచి తప్పించింది. అప్పటికి ఆ న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న 17,000 కేసుల్లో సగం, అంటే సుమారు 8,500 కేసులు తెలంగాణ ఉద్యోగులవేనని ఉన్నత న్యాయస్థానం స్వయంగా ప్రశ్నించింది.

అప్పటి నుంచి తెలంగాణకు సొంత సేవా న్యాయస్థానం లేదు. ఫలితం ఉద్యోగులు ప్రతి చిన్న సమస్యకు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తోంది.

1. చట్టం ఏం చెబుతోంది?

➔ రాజ్యాంగం 323-ఎ అధికరణం:

రాజ్యాంగంలోని 14-ఎ భాగం, 323-ఎ అధికరణం ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా కేంద్రానికి, ప్రతి రాష్ట్రానికి వేరువేరుగా సేవా న్యాయస్థానాలను ఏర్పాటు చేయవచ్చు. ఉద్యోగుల నియామకం, సేవా నిబంధనలకు సంబంధించిన వివాదాలను ఆ న్యాయస్థానాలే పరిష్కరించాలని ఈ అధికరణం చెబుతోంది.

➔ పరిపాలన న్యాయస్థానాల చట్టం, 1985:

ఈ చట్టంలోని 4వ సెక్షన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కోరితే కేంద్రం రాష్ట్ర సేవా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేస్తుంది. 14, 15, 16 సెక్షన్లు కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి న్యాయస్థానాల అధికారాలను చెబుతాయి. 19వ సెక్షన్ దరఖాస్తు విధానం, 20వ సెక్షన్ ముందుగా శాఖాపరమైన పరిష్కార మార్గాలను వాడుకోవాలని, 21వ సెక్షన్ గడువు గురించి చెబుతుంది. 28వ సెక్షన్ ఇతర న్యాయస్థానాల అధికారాన్ని నిలిపివేస్తుంది.

➔ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం, 2014:

ఉమ్మడి న్యాయస్థానం కొనసాగింపు గురించి ఈ చట్టంలో స్పష్టత లేకపోవడమే వివాదానికి మూలం అయింది.

➔ ఎల్.చంద్రకుమార్ తీర్పు --- 1997:

323-ఎ అధికరణంలోని 2(డి) నిబంధన ప్రకారం ఉన్నత న్యాయస్థానాల 226, 227 అధికరణాల అధికారాన్ని పూర్తిగా తొలగించడం రాజ్యాంగ మౌలిక నిర్మాణానికి విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం తేల్చింది. అంటే సేవా న్యాయస్థానం తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో సవాలు చేయవచ్చు. కానీ మొదటి విచారణ న్యాయస్థానంలోనే జరగాలి.

2. సేవా న్యాయస్థానం ఉంటే లాభాలు

- వేగవంతమైన న్యాయం: ఒకే అంశంపై పనిచేసే ప్రత్యేక న్యాయస్థానం కాబట్టి కేసులు త్వరగా తేలుతాయి.
- తక్కువ ఖర్చు: ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం కంటే తక్కువ ఖర్చుతో, సామాన్య ఉద్యోగి కూడా న్యాయం పొందగలడు.
- సేవా నిబంధనల్లో నైపుణ్యం: న్యాయ సభ్యుడితో పాటు పరిపాలన అనుభవం ఉన్న సభ్యుడు ఉంటారు. సేవా నిబంధనలు, జీతం నిబంధనలు, పదోన్నతి నిబంధనలు వారికి క్షుణ్ణంగా తెలుసు.
- ఉన్నత న్యాయస్థానంపై భారం తగ్గుతుంది: లక్షలాది కేసులతో సతమతమవుతున్న ఉన్నత న్యాయస్థానం సేవా కేసుల నుంచి విముక్తి పొందుతుంది. అప్పట్లోనే ఉన్నత న్యాయస్థానంలో 3.5 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కేవలం 23 మంది న్యాయమూర్తులే ఉన్నారని ధర్మాసనం వ్యాఖ్యానించింది.
- ఏకరూప తీర్పులు: ఒకే రకమైన సేవా సమస్యలపై ఒకే విధమైన తీర్పులు వస్తాయి.

3. ఉన్నత న్యాయస్థానంలోనే కేసులు వేస్తే నష్టాలు

- ఏళ్ల తరబడి జాప్యం: ప్రవేశ దశలోనే నెలలు, సంవత్సరాలు గడుస్తున్నాయి. ఉద్యోగి పదవీ విరమణ అయ్యాక తీర్పు వస్తే దానివల్ల ప్రయోజనం ఏమిటి?
- భారీ ఖర్చు: పెద్ద న్యాయవాదులను పెట్టుకోవాల్సి రావడం వల్ల చిన్న ఉద్యోగులు న్యాయానికి దూరమవుతున్నారు.
- సాంకేతిక కారణాలతో తిరస్కరణ: ఉన్నత న్యాయస్థానం కేవలం న్యాయ సమీక్ష మాత్రమే చేస్తుంది. వాస్తవాల్లోకి వెళ్లి పూర్తిగా విచారించదు. అందుకే చాలా కేసులు పూర్తి న్యాయం లేకుండానే ముగుస్తున్నాయి.
- ప్రభుత్వానికి అలుసు: కేసు తేలడానికి 5-10 ఏళ్లు పడుతుందని తెలిసే ప్రభుత్వం సేవా నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. తప్పుడు బదిలీలు, అక్రమ పదోన్నతుల నిరోధం, తప్పుడు సీనియారిటీ జాబితాలు --- ఇవన్నీ జాప్యం వల్లే చెల్లుబాటు అవుతున్నాయి.

4. సేవా న్యాయస్థానంపై వచ్చే విమర్శలు నిజమేనా?

సేవా న్యాయస్థానం ఉంటే ప్రభుత్వ జోక్యం ఉంటుందని, సభ్యుల నియామకంలో రాజకీయాలు చొరబడతాయని కొందరు అంటారు. ఈ విమర్శలో కొంత నిజం ఉన్నా, దానికి పరిష్కారం న్యాయస్థానాన్ని రద్దు చేయడం కాదు. నియామకాల్లో పారదర్శకత, న్యాయమూర్తులతో కూడిన ఎంపిక సంఘం, పదవీకాల భద్రత --- వీటితో ఆ లోపాన్ని సరిదిద్దవచ్చు.

5. ఉద్యోగుల డిమాండు --- స్పష్టంగా ఇదే

1. తెలంగాణ రాష్ట్ర సేవా న్యాయస్థానాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.
2. 2016 నుంచి ఉన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న సేవా కేసులన్నింటినీ ఆ న్యాయస్థానానికి బదిలీ చేయాలి.
3. హైదరాబాద్‌తో పాటు ప్రాంతీయ పీఠాలను ఏర్పాటు చేయాలి.
4. సభ్యుల నియామకం న్యాయమూర్తుల పర్యవేక్షణలో జరగాలి.

➔ ముగింపు మాట:

ఉద్యోగులకు న్యాయం అందకపోతే పరిపాలన కుంటు పడుతుంది. సేవా న్యాయస్థానం లేకపోవడం ఉద్యోగుల హక్కులను కాలరాయడమే. ప్రభుత్వం ఇకనైనా మేల్కొని, రాజ్యాంగం ఇచ్చిన 323-ఎ అధికరణాన్ని, 1985 చట్టాన్ని అమలు చేసి సేవా న్యాయస్థానాన్ని పునరుద్ధరించాలి. లేకపోతే ఉద్యోగులు న్యాయం కోసం తరతరాలుగా ఎదురుచూడాల్సి వస్తుంది.

విధుల్లో నిర్లక్ష్యంపై డీఈఓ కొరడా!



● చార్బౌలి పాఠశాలలో హెచ్‌ఎంతో పాటు 8 మంది ఉపాధ్యాయులకు షోకాజ్

● మద్యం సేవించి కార్యాలయానికి వచ్చిన దుగ్గొండి ఎమ్మార్సీ మెసెంజర్‌కు నోటీసులు

(వరంగల్,జోర్దార్ ప్రతినిధి)విద్యాశాఖలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినా ఉపేక్షించేది లేదని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాఠశాలల నిర్వహణలో అలసత్వం, కార్యాలయాల్లో క్రమశిక్షణారాహిత్యంపై ఆయన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా ఒకే రోజు రెండు వేర్వేరు ఘటనల్లో పలువురికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం విద్యాశాఖలో చర్చనీయాంశంగా మారింది.

చార్బౌలి పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

వరంగల్‌లోని చార్బౌలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం డీఈఓ ఎన్. ప్రశాంత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణలో పలు లోపాలను గుర్తించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తించి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫీతో పాటు ఎస్‌జీటీలు కె. అపర్ణ, ఎ. ప్రసన్న లక్ష్మి, కె. రమేశ్, పి. ఉష, బి. శ్రీనివాస్, ఎస్‌ఏలు పి. సుకన్య, బి. మహేంద్రనాథ్, టి. మాధురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా సరైన వివరణ ఇవ్వాలని, లేనిపక్షంలో నిబంధనల ప్రకారం తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం సేవించి కార్యాలయానికి వచ్చిన మెసెంజర్

మరోవైపు దుగ్గొండి మండల విద్యా వనరుల కేంద్రంలో మెసెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇ. సురేశ్ మద్యం సేవించి కార్యాలయానికి వచ్చి హల్‌చల్ చేసినట్లు వచ్చిన సమాచారంపై డీఈఓ స్పందించారు. ఈ ఘటనపై సురేశ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

నిర్దిష్ట గడువులోగా వివరణ ఇవ్వకపోతే నిబంధనల ప్రకారం విధుల నుంచి తొలగింపుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని డీఈఓ హెచ్చరించారు.

బైక్ ట్యాక్సీపై వెళ్లేప్పుడు హెల్మెట్ వాడుతున్నారా

ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

నగరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ దూరాలకు ప్రయాణించేందుకు బైక్ ట్యాక్సీలు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గంగా మారుతున్నాయి. మొబైల్ యాప్‌ల ద్వారా నిమిషాల్లోనే బైక్ ట్యాక్సీని బుక్ చేసుకునే అవకాశం ఉండడంతో చాలామంది వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ప్రయాణాల్లో చాలామంది ఒక ముఖ్యమైన విషయాన్ని పట్టించుకోవడం లేదు. అదే బైక్ ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులకు అందించే హెల్మెట్ల పరిశుభ్రత. వ్యక్తిగత హెల్మెట్‌ను ఒకరు మాత్రమే ఉపయోగిస్తారు కాబట్టి దాని శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ అద్దెకు ఇచ్చే హెల్మెట్‌ను రోజులో చాలామంది ఉపయోగిస్తుంటారు. దీంతో వాటి పరిశుభ్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

బైక్ ట్యాక్సీ హెల్మెట్‌లలో ఏముంటాయి..?

హెల్మెట్ లోపలి భాగం నేరుగా తల, నుదురు, ముఖానికి తగులుతుంది. ఈ ప్రాంతాల్లో ఏర్పడే చెమట, చర్మంలోని నూనెలు, దుమ్ము కారణంగా వాంతులు, కండరాల బలహీనత, పట్టేసినట్టు ఉండటం, తలనొప్పి వంటివి తలెత్తుతాయి. అత్యంత అరుదైన సందర్భాల్లో.. మెంటల్ కన్‌ఫ్యూజన్, ఫిట్స్‌తోపాటు కోమాలోకి కూడా వెళ్లొచ్చు.

ఈ సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే నీరు తాగే విషయంలోనూ నియంత్రణ పాటించాలని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా గంటకు ఒక లీటరుకు మించి నీటిని తాగకూడదని అంటున్నారు.

ఈ పరిమితికి లోబడి ఉంటే శరీరంలోని అదనపు నీటిని తొలగించడానికి కిడ్నీలకు తగినంత సమయం దొరుకుతుంది. దాంతో శరీరంలోని ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ ఆరోగ్యకర స్థాయిలో కొనసాగుతుంది.

ఇదిలావుంటే ఓవర్ హైడ్రేషన్‌తో ఇన్ఫెక్షన్ తలెత్తిన సందర్భాల్లో పాటించాల్సిన కొన్ని చిట్కాలు ఉన్నాయి. పసుపు, అల్లం, ఆకు కూరలు, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, టమాటాలు, విత్తనాలు, గింజలు, గ్రీన్ టీతో ఈ ఇన్ఫెక్షన్‌ను తగ్గించుకోవచ్చు

పలువురు ఉపయోగించే హెల్మెట్లలో సూక్ష్మజీవుల ఉనికి ఎక్కువగా ఉన్నట్లు తేలింది. తరచూ శుభ్రం చేయని హెల్మెట్లలో వీటి సంఖ్య అధికంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి..

అపరిశుభ్రంగా, తడిగా ఉండే హెల్మెట్లను తరచూ ఉపయోగించడం వల్ల ఇప్పటికే తల చర్మం లేదా చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారిలో అవి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.

హనుమకొండ కేడీసీకి మొదటి బహుమతి



(హనుమకొండ జోర్దార్)జిజ్ఞాస రాష్ట్రస్థాయి పురస్కారం–టైటిల్: లాంగ్వేజ్ ఎస్ ఏ కాటల్స్ ఫర్ చేంజ్ – ఆన్ ఎంప్రికల్ స్టడీ ఆఫ్ వొకాబులరీ అడాప్టేషన్ అక్రాస్ డైవర్స్ ప్రొఫెషన్స్ – కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారు ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విద్యార్థి పరిశోధన ప్రాజెక్టులో బాగంగా 2025–26 సంవత్సరానికి సంబంధించి కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండ ఆంగ్ల విభాగానికి రాష్ట్రస్థాయి ప్రథమ పురస్కారం లభించినది. ఇది మరువలేని మైల్‌స్టోన్ అంటూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రపు శ్రీనివాస్ డిపార్ట్ ఆఫ్ ఇంగ్లీషును ప్రత్యేకముగా అవార్డ్ సాధించిన అధ్యాపకుడు డా ts ప్రవీణ్ కుమార్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్లో ప్రతిసారి నిర్వహిస్తారు. ఈసారి మాత్రం జిల్లా స్థాయిలో పాత జిల్లాల ప్రకారము నిర్వహించ వలసిందిగా ప్రభుత్వము ఆజ్ఞ జారీచేశారు. దాని ప్రకారం కాకతీయ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బహుమతి పొందిన కళాశాలలను ఆహ్వానించడం జరిగింది. అలాగే పాత వరంగల్ జిల్లాకు సంబందించిన ఇతర ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాలను ఇన్వైట్ చేశారు. అవార్డ్ ప్రదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు గౌరవ ఎంపీ డా కడియం కావ్య గారు జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్పై కార్పొరేటర్ శ్రీనివాస్ హాజరైనారు. ప్రథమ బహుమతి ఐదు వేలు ద్వితీయ బహుమతి మూడు వేలు తృతీయ బహుమతి రెండు వేలు చెక్ రూపంలో ఆయా కళాశాలల అకౌంట్ నుంచి అందించడం జరిగింది. కాకతీయ ప్రభుత్వ కళాశాల హన్మకొండ ఆంగ్ల విభాగంనుంచి ప్రాజెక్ట్ సూపర్వైజర్ డా ప్రవీణ్ కుమార్ ప్రాజెక్ట్ సభ్యులు బీకాం విద్యార్థులు రుద్రాణి నవీన్ కుమార్ శివగణేష్ శ్రావణ్య శృతి ప్రథమ పురస్కారం రూపాయలు ఐదు వేల చొప్పున అందుకున్నారు. విద్యార్థులకు ఇది వారి జీవితంలో ఒక మరపురాని ఘట్టము. ముఖ్య అతిథిగా విచ్చేసిన వీ మీ మా కలెక్టర్ గారు జిజ్ఞాస బృందాలను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలు స్టూడెంట్‌లో ఉన్న ఆలోచనలను ఆసక్తినీ బయటికి తీసుకుని వస్తాయి. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యా కార్యదర్శి డా యోగితా రానా గారికి కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీమతి శ్రీ దేవ సేన గారికి గారిని జేడీ ప్రొఫెసర్ బాల భాస్కర్‌కి జిజ్ఞాస రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన బృందాలు కృతజ్ఞతలు తెలియజేసారు. రాబోవు సమయంలో మరిన్ని పురస్కారాలతో కాలేజ్ పేరు ప్రతిష్ట నిలబెట్ట వలసిందిగా జిజ్ఞాస కమిటీ డా వెంకట్ రమణ మరియు కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను మరియు అధ్యాపకులను కోరారు

మంచినీళ్లు తక్కువ తాగితేనే కాదు..



శరీరం డీ హైడ్రేషన్ కు గురికాకుండా తరచూ మంచి నీళ్లు తాగడం చాలా అవసరం. దాంతో కిడ్నీలు సహా శరీరంలోని సున్నితమైన అవయవాలన్నీ తాజాగా ఉంటాయి. కానీ ఆరోగ్యానికి మంచిదికదా అని అదేపనిగా మంచి నీళ్లు తాగితే అసలుకే మోసం వస్తుందని వైద్యులు హెచ్చరిస్తు న్నారు. డీ హైడ్రేషన్ మాత్రమే కాదు, ఓవర్ హైడ్రేషన్ కూడా ఆరోగ్యానికి హానికరమేనని వా రు చెబుతున్నారు. మరి ఓవర్ హైడ్రేషన్ వల్ల కలిగే ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఓవర్ హైడ్రేషన్ దుష్ప్రభావాలు

చాలా మందికి డీహైడ్రేషన్ గురించి తెలుసుగానీ ఓవర్ హైడ్రేషన్ గురించి అంత అవగాహన ఉండదు. పరిమితికి మించి నీరు తాగితే ఈ సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా అథ్లెట్లలో ఇది ఎక్కువ కనిపిస్తుంది. ఓవర్ హైడ్రేషన్ అరుదైన సమస్యే కానీ అథ్లెట్లు తమ సామర్థ్యం పెంచుకునేందుకు నీళ్లు ఎక్కువగా తాగుతారు. శరీరంలో నీరు తగినంత ఉంటే మరింత మెరుగ్గా క్రీడల్లో పాల్గొన వచ్చనేది వారి నమ్మకం.

ఈ క్రమంలో శరీరంలో నీరు ఎక్కువై ఎలక్ట్రోలైట్ల (లవణాలు) స్థాయిల్లో మార్పులు వస్తాయి. ముందుగా సోడియం స్థాయి తగ్గిపోతుంది. దీంతో ఆలోచనల్లో స్పష్టత లోపించినట్టు ఉండటం,

కరీంనగర్ ఉపాధ్యాయుల సర్దుబాటులో

అడ్డగోలు పైరవీలు

◆నాణ్యమైన విద్య అందని ద్రాక్షేనా?

◆స్పర్శ్ లో అవినీతిని అడ్డుకునే దిక్కు లేదు

(కరీంనగర్ జోర్దార్ నిఘా ప్రతినిధి) :జిల్లా విద్యాధికారి పోస్టులో నాలుగు రోజులకొక్క తీరుగా మార్పులు చోటు చేసుకుంటుంటే, కార్యాలయంలో పనిచేస్తున్న సెక్టోరల్ అధికారులు, సీనియర్ సంఘాల నాయకులు, పైరవీకారులు, ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఉపాధ్యాయుల పని సర్దుబాటులో జీవో 25 మేరకు చేయాలని ఉత్తర్వులు ఉండగా, సుమారు రెండు నెలల క్రితం తప్పుల తడకగా చేసి, గుట్టు చప్పుడు కాకుండా వ్యక్తిగతంగా రహస్యంగా ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అందులో సెక్టోరల్ అధికారుల అనుయాయులకు, వారు సూచించిన వారికి పట్టణంలో డిప్యూటేషన్ ఇచ్చారు. సుదూర ప్రాంతాల నుండి కరీంనగర్ కేంద్రానికి రాజకీయ నాయకుల రికమండేషన్ పేరుతో కొన్ని, డబ్బులు చేతులు మారి మరి కొన్ని, పలుకుబడి ఉన్న కార్యాలయ సిబ్బంది దగ్గర టీచర్లకు ఇంకొన్ని ఇలా అడ్డగోలుగా పైరవీలు జరుగగా, అవసరం ఉన్న చోట ఉపాధ్యాయులు లేకుండా, పట్టణ కేంద్రానికి అధికంగా సర్దుబాటు అయ్యారు. అందులో సుమారు 22 మంది రిలీవ్ కాకుండా అవసరం లేని చోటనే ఉంటూ అడిగితే శాసన సభ్యుల పేర్లు, ఎంపీ పేర్లు, మంత్రుల పేర్లు చెప్తూ పబ్బం గడుపుకున్నారు. మొన్న 20 తారీఖు నాడు డైరెక్టర్ గారు పిలిచి వారిని తప్పక రిలీవ్ చేయాలని తెలిపినా ఇప్పటికీ తీగ కదలలేదు. పట్టణ కేంద్రానికి దగ్గరలో రోడ్డు మీద ఉన్న 20 మంది విద్యార్థుల ప్రాథమిక పాఠశాలలో అవసరం లేకున్నా అదనంగా ఇంకొకరు మొత్తంగా ముగ్గురు టీచర్లు పనిచేస్తున్నట్టు, ఇల్లందకుంట, గన్నేరువరం వంటి దూర ప్రాంతాల నుండి కొందరిని టౌన్ కు పంపి వారి స్థానాల్లో ఇంకొకరిని సర్దుబాటు చేసినట్లు, స్కూల్ అసిస్టెంట్ టీచర్లను టౌన్ కు పంపుతూ వారి స్థానాల్లో ఎస్జీటీ టీచర్లను అడ్జస్ట్మెంట్ చేసినట్లు తెలుస్తున్నది. ఇందులో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ సెక్టోరల్ అధికారి చక్రం తింపినట్లు టీచర్లు చెప్తున్నారు.గతంలో స్పర్శ్ అక్రమాలకు తెరలేపిన ఆ సెక్టోరల్ అధికారి జిల్లా విద్యాధికారిని ఒత్తిడి చేసి ఎలాంటి విచారణ లేకుండానే అక్రమాలు జరగలేదని ఖండన ఇప్పించినట్టు తెలిసింది. అయితే ఆ అక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆ ఉద్యోగ విరమణ చెందిన గెజిటెడ్ హెడ్మాస్టర్ ఒక సంఘంతో, సదరు సెక్టోరల్ అధికారితో కుమ్మక్కైనట్లు బహిరంగంగా ఉపాధ్యాయులు చెప్తున్నారు. డీఈఓ ఖండనతో ఎలాంటి భయం లేకుండా ఇంకా రెచ్చిపోయి బడిబడికి వారి ఏజెంట్లను పంపుతూ నిధులు రాబడుతున్నట్లు, అలాగే జిల్లా విద్యాశాఖ టెండర్లు సహితం సదరు విరమణ చెందిన వ్యక్తికి అప్పగిస్తున్నట్లు, అందులో సెక్టోరల్ అధికారితో పాటుగా సదరు సంఘానికి పాత్ర ఉన్నట్లు, త్వరలోనే ఆ కమీషన్ వాటాతో డిల్లీ టూర్ కు వెళ్లనున్నట్లు మరి కొందరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జోర్దార్ తో తెలిపారు. కలెక్టర్ గారు చొరవ చూపించి ఒక కొత్త డీఈవో గారిని రప్పించాలని, వెంటనే డీఈవో కార్యాలయం టెండర్లను మరియు స్పర్శ్ అవినీతితో పాటుగా వర్క్ అడ్జస్ట్మెంట్ బాగోతాలను విచారణ చేయించాలని పలువురు కోరుతున్నారు. ముందుగా సుదూర ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చిన ఉపాధ్యాయుల వివరాలను, వారి స్థానాల్లో మరొకరిని నియమించిన వ్యవహారాలను కలెక్టర్ గారు ఒక కమిటీ వేసి విచారణ చేయించాలని కోరుతున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం,
నవంబర్ 23 2026

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

- అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల బీమా
- ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లింపు
- సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్



హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి నాగారం గ్రామంలోని అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ సందరాజు లావణ్య సంతోష్ సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఈ పథకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పథకం కుటుంబం లో సంపాదించే వ్యక్తికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తారు. బీమా పొందిన వ్యక్తి సహజ మరణం పొందినా, ప్రమాదవశాత్తు మరణించినా నామినీకి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుంది. కుటుంబంలో సంపాదించే వ్యక్తి పేరు మీద మాత్రమే బీమా చేయించుకోవాలి. భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తున్నట్లయితే ఎవరి పేరు మీద బీమా చేయించుకోవాలో కుటుంబ సభ్యులు నిర్ణయించు కోవాలి.

"వయోపరిమితి 18 నుంచి 59 ఏళ్లు

ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అనగా 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు.వయస్సు నిర్ధారణ కు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారు.కులం, మతం,ఆదాయంతో సంబంధం లేకుండా తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం అర్హత పొందుతుంది.రేషన్ కార్డు లేని వారికి ప్రత్యేక దరఖాస్తు,కోడ్ ద్వారా అవకాశం కల్పిస్తారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ కార్డు జిరాక్స్,రేషన్ కార్డు నంబర్, మొబైల్ నంబర్, నామినీ వివరాలు అందించాలి.

2026 నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు గ్రామాలు,వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. ఈ పథకానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని సర్పంచ్ స్పష్టం చేశారు.

అర్హులైన నాగారం గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖా స్తు చేసుకోవాలని సందరాజు లావణ్య సంతోష్ కోరారు.

లారీ-ఆటో ఢీకొని నలుగురు మృతి

కుటుంబంలో తీరని విషాదం



వికారాబాద్,(జోర్దార్‌ప్రతినిధి)వికారాబాద్‌లోని రామలింగేశ్వర ఆలయం సమీపంలో జరిగిన లారీ--ఆటో ప్రమాదం ఒకే కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.ఈ ప్రమాదంలో పెండ్లిమడుగు గ్రామానికి చెందిన నగేష్, పెద్దమ్మ, చంద్రమ్మ, సరిత, పార్వతమ్మలు ప్రయాణిస్తున్న ఆటోను లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.కాలి నొప్పికి పట్టీ కట్టించుకునేందుకు ఉదయాన్నే ఆటోలో కిరెల్లికి బయలుదేరిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.ఇంటి నుంచి వెళ్లిన వారు క్షేమంగా తిరిగి వస్తారని ఎదురుచూసిన కుటుంబాలకు ఈ ప్రమాదం తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ ఘటనతో పెండ్లిమడుగు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు

పాల్పడిన వారిని సస్పెండ్ చేశాం



- ఎటపాక టీడీపీ మండల కమిటీ స్పష్టీకరణ

చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ ప్రతినిధి:ఎటపాక మండలంలో ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సందర్భంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన మాజీ మండల అధ్యక్షుడు, అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యాలయ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్‌తో పాటు వైసీపీకి చెందిన దొంతు మంగేశ్వరరావును పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసిందని ఎటపాక టీడీపీ మండల కమిటీ నాయకులు తెలిపారు. సస్పెండ్ అయిన వారికి తెలుగుదేశం పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

నెల్లిపాక గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి అత్యధిక స్థానాల్లో సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య, కిలారి వెంకటేశ్వరరావు, వల్లభనేని చందు, కణితి మధుబాబు, పుట్టి రమేష్, నలజాల శ్రీకాంత్, పాటి సంపత్, ఉలవల నాగలక్ష్మి, నూకాల దివ్య తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ విలీనంపై విస్తృతంగా చర్చించండి

ప్రభుత్వానికి డిటిఎఫ్ సూచన

హైదరాబాద్, జోర్దార్ డెస్క్:రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటర్ విద్యను, పాఠశాల విద్యలో విలీనం చేస్తామని ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో ఎదురయ్యే సమస్యలను కులంకుశంగా చర్చించి, పరిష్కార మార్గాలపై స్పష్టత వచ్చిన తర్వాతనే విలీన నిర్ణయం తీసుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి . లింగారెడ్డిలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆదివారం హైదరాబాదులోని నాంపల్లి లో గల టీఎన్జీవో భవనంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మధ్యంతర కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు.

సమావేశంలో సోమయ్య, లింగారెడ్డిలు మాట్లాడుతూ.. ఇంటర్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడం ద్వారా ప్రిన్సిపాల్ లు, లెక్చరర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, పిజిటీలు, టిజిటీలు తదితర ఉద్యోగుల మధ్య తలెత్తే సర్వీస్ సంబంధ సమస్యలు, బోధనా అర్హతలు, అధికారాల విభజన, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల నిర్వహణ తదితర విషయాలలో తలెత్తే సమస్యలు అన్నింటినీ కులంకుశంగా సంబంధిత సంఘాలు, మేధావులు, నిపుణులతో చర్చించిన తర్వాతనే విలీన ప్రక్రియ చేపట్టాలని అన్నారు.

విద్యారంగ,ఉపాధ్యాయుల వృత్తిపరమైన సమస్యలు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని, ముఖ్యంగా పిఆర్సి గడువు ముగిసి 40నెలలు కావస్తున్నదని, నాలుగు డీఏలు పెండింగ్లో ఉన్నాయని, హెల్త్ కార్డుల అమలు సరిగా జరగడం లేదని, సర్వీసులో ఉన్న, పదవి విరమణ చెందిన ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లింపులకు నోచుకోవడం లేదని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసామన్న హామీని పట్టించుకోవడంలేదని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం ఆంధ్రప్రదేశ్‌లో వర్తింపజేసిన విధంగా తెలంగాణలో వర్తింపజేయాలని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలు, ట్రైబల్ వెల్ఫేర్, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు కూడా చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయని,వీటి పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.



ఈ సమావేశంలో అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం. గంగాధర్, డిటిఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్ ఎస్ ఎస్ శర్మ, కె.లక్ష్మారెడ్డి, కె .నారాయణ రెడ్డి,రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం ఎన్ కిష్టప్ప, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. రాఘవాచారి, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవిచందర్‌లు మాట్లాడుతూ.. తెలంగాణలో దశాబ్ద కాలంగా విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేయబడుతున్నదని, రోజురోజుకు విద్యారంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ పెరిగి పోతున్నదని, ప్రభుత్వ విద్యారంగం కుంచించుకు పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగం నిర్లక్ష్యం కారణంగా పేదలకు విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు పెంచి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రాజిరెడ్డి, టి.శ్రీశైలం, చావ బాబుదొర, పి. సృజన, పి దాసు, ఎం సామ్యూల్,జె. రామ స్వామి, ఎ.శ్రీనివాస్ రెడ్డి, ఆర్. లింగయ్య, పి. శ్యామ్‌లు మాట్లాడుతూ..ఉపాధ్యాయుల రేషనేలై జేషన్‌కు సంబంధించిన జీవో 25 అశాస్త్రీయంగా ఉన్నదని, పాఠశాల కేంద్రంగా విద్యార్థుల, తరగ తుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలన్నారు. పాఠశాల విద్యారంగంలో రోజురోజుకు స్వచ్ఛంద సంస్థల జోక్యం, కార్య క్రమాలు ఎక్కువ అవుతున్నాయని, తద్వారా ఉపా ధ్యాయులు తరగతి గదికి దూరం చేయబడుతు న్నారన్నారు. సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా ల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రక్షణ గోడలు లేని కెనాల్ వంతెనలు

ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకునేదెవరు?

- రెయిలింగ్స్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్డులో బోర్నపల్లి వద్ద, ఇప్పలనర్సింగాపూర్ గ్రామ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వంతెనలు ప్రమాదకరంగా మారాయి. ఈ రెండు వంతెనలకు ఇరువైపులా రక్షణ రెయిలింగ్స్ లేకపోవడంతో వాహనదారులు, పాదచారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా అధికారులు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సైదాపూర్, హుస్నాబాద్ వైపు వెళ్లే ప్రధాన మార్గాలు నిత్యం వందలాది వాహనాలు ఈ వంతెనల మీదుగా ప్రయాణిస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గతంలోనూ కెనాల్‌లో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరిగినట్లు గుర్తుచేస్తున్నారు.

మరోవైపు బోర్నపల్లి వంతెన పక్కనే ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు జరుగుతుండటంతో భక్తుల రద్దీ పెరిగింది. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో ప్రమాద భయం మరింత ఎక్కువైంది.మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించకుండా వెంటనే రెండు వంతెనలకు ఇరువైపులా పటిష్టమైన రక్షణ గోడలు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో

పేదలకు ఆర్థిక భరోసా

- అర్హులందరికీ పథకం ప్రయోజనాలు అందించాలి
- ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్లపల్లి,(జోర్దార్ ప్రతినిధి): పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.

ఆదివారం మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పథకం ప్రయోజనాలు,అర్హతలను వివరించారు కుటుంబ పెద్దకు మరణం సంభవించినప్పుడు ఆర్థిక ఇబ్బందులు ఎదురుకా కుండా ఈ పథకం భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీవో సురేందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో ఇన్స్ట్రక్టర్లు ఆయాల పోస్టులు భర్తీ చేసేది ఎన్నడో??

- విద్యా సంవత్సరం సగం గడుస్తున్నా ఖరారు కాని ఎంపిక జాబితాలు
- ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల కోసం ఎదురుచూపులు.. చిన్నారుల చదువులపై ప్రభావం

హైదరాబాద్ జోర్దార్ ప్రత్యేక ప్రతినిధి)ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విద్యను బలోపేతం చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో నీరుగారుతోంది. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రభుత్వ బడుల్లో సమర్థంగా నిర్వహించేందుకు చేపట్టిన ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామక ప్రక్రియ నెలలు గడుస్తున్నా కొలిక్కి రావడం లేదు. 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు సగం కాలం పూర్తవుతున్నా 5,538 పోస్టుల భర్తీకి సంబంధించిన ఎంపిక జాబితాలు ఇంకా ఖరారు కాకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ఒకవైపు ప్రభుత్వ బడుల్లో ప్రీ-ప్రైమరీ విద్యను ప్రోత్సహిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. మరోవైపు అవసరమైన సిబ్బందిని నియమించడంలో ఎందుకు జాప్యం చేస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

2,769 పాఠశాలలు.. 5,538 పోస్టులు

రాష్ట్రవ్యాప్తంగా 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విభాగాలను ప్రారంభించేందుకు సమగ్ర శిక్షా అభియాన్ కింద ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఒక్కో పాఠశాలకు ఒక ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయా చొప్పున మొత్తం 2,769 ఇన్‌స్ట్రక్టర్లు, 2,769 ఆయాల పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ నియామకాల బాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగించింది. జూన్‌లోనే దరఖాస్తుల స్వీకరణ చేపట్టినప్పటికీ ఇప్పటికీ ప్రక్రియ పూర్తి కాకపోవడం గమనార్హం. క్యూర్ పరిధిలో 529 పాఠశాలలు, నాన్ క్యూర్ పరిధిలో 2,240 పాఠశాలలు ఉన్నాయి.

మండల కమిటీల వద్దే ముడి!

కలెక్టర్ల పర్యవేక్షణలో నియామకాలు జరగాల్సి ఉన్నప్పటికీ మండల స్థాయి ఎంపిక కమిటీల వద్దే ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఎంపీడీవో, ఎంపీవో, ఎంఈవోలతో కూడిన కమిటీలు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, మెరిట్ జాబితాల తయారీ, స్థానికత నిర్ధారణ వంటి అంశాలను పూర్తి చేయడంలో జాప్యం చేస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని జిల్లాల్లో దరఖాస్తులు మండల స్థాయిని దాటి జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాలకు చేరకపోగా, మరికొన్ని చోట్ల తుది ఆమోదం కోసం కలెక్టరేట్లలోనే పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఫలితంగా అర్హులైన అభ్యర్థులు నియామక పత్రాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

చిన్నారుల చదువులపై ప్రభావం

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనే చిన్నారులకు ప్రాథమిక విద్య అందుతుందన్న ఆశతో అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. అయితే ప్రత్యేక ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలు అందుబాటులో లేకపోవడంతో ప్రీ-ప్రైమరీ తరగతుల నిర్వహణ ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే ఉన్న ఉపాధ్యాయులపైనే అదనపు బాధ్యతలు పడుతున్నాయి. నియామకాలు మరింత ఆలస్యమైతే ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో నమ్మకం తగ్గి చిన్నారులు తిరిగి ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్లే ప్రమాదం ఉందని ప్రధానోపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

36 మంది తోనే కదలికనా?

ఇటీవల ములుగు జిల్లాలో 36 మంది ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలను నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాలు జారీ చేయడం కొంత కదలికకు నిదర్శనంగా కనిపిస్తోంది.

అయితే రాష్ట్రవ్యాప్తంగా వేలాది పోస్టులు ఖాళీగా ఉండగా, అక్కడక్కడా మాత్రమే నియామకాలు జరగడం ప్రక్రియలో ఉన్న అసమానతలను తెలియజేస్తోంది.

విద్యా సంవత్సరం ముగిసేలోపే నియామకాలను పూర్తి చేసి ప్రీ-ప్రైమరీ తరగతులను గాడిలో పెట్టాలని అభ్యర్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న జాబితాలను వెంటనే ఖరారు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో
హుజూరాబాద్ విద్యార్థుల పతకాల పంట



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:కరీంనగర్‌లోని పొలాస శారద గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో హుజూరాబాద్ జీఎస్‌కేడీఐ కరాటే అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. కరాటే మాస్టర్ ఎస్‌కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పలు విభాగాల్లో బంగారు, రజత పతకాలు సాధించారు.ఎస్‌కే షాదుల్లా బాబా, ఎం. భానుతేజ, పి. సహస్ర, పి. నిస్సి, పి. కిరణ్మయి, ఎండీ ఉమేరా తస్లీమ్, ఎంఏ అమన్, ఎండీ జరసిద్దియా కటాస్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. ఎండీ మహిన్, ఎండీ నాదేరా రజత పతకాలు గెలుచుకున్నారు. విజేతలను కరీంనగర్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్,రెండో వార్డు కౌన్సిలర్ సప్రీన్,17వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ ఖలీద్ హుస్సేన్, బీసీ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, డాక్టర్ విష్ణుదాసు గోపాల్‌రావు, ఉప్పు శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం



● ఎంపీ వంశీకృష్ణ

ముత్తారం,(జోర్దార్ ప్రతినిధి)కాటారం మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలలో విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు ఆకస్మిక తనిఖీ నిర్వహించినట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. పాఠశాలలో గదులు, మైదానం, ఇతర మౌలిక సదుపాయాల కొరత ఉందని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.చలికాలం దృష్ట్యా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తామని, జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాల పక్కనున్న ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తే అదనపు తరగతి గదులు, క్రీడా మైదానం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ఎం పీ, వారితో కలిసి ఆటలు ఆడి ఉత్సాహపరిచారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు
అండగా కూటమి ప్రభుత్వం

● సీఎం సహాయ నిధి, పోలవరం నిర్వాసితులకు నష్ట పరిహారం

● కూనవరం వాసుల హర్షం

ఏపీ జోర్దార్ ప్రతినిధి, చింతూరు:ఆపదలో ఉన్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని కూనవరం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇటీవల రాప్తాడు సహాయ నిధి కింద అర్హులైన కుటుంబానికి విద్య, ఐటీ శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్వయంగా చెక్కు అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి సొంత అన్నలా అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించడం సంతోషకర మన్నారు. అలాగే కూనవరం మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు.మండలంలోని



ప్రధాన సమస్యగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ,భూ పరిహారం కింద లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ కావడంపై సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కూనవరం పంచాయతీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదాలకు బారిన పడకుండా హెల్మెట్లను వాడండి



● మూడు హెల్మెట్లు పెట్టుకొని ప్రయాణిస్తున్న వాహన దారులను అభినందించిన ఎస్ఐ.

మంచిర్యాల జోర్దార్ జిల్లా ప్రతినిధి:పేరుకు మాత్రమే హెల్మెట్‌ను బండికి వేలాడదీయడం కాకుండా, ప్రమాదాల బారి నుండి రక్షించుకోవడానికి ద్విచక్ర వాహన ప్రయాణికులు తప్పకుండా హెల్మెట్లు వాడాలని, మంచిర్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ రాములు విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా బెల్లంపల్లి చౌరస్తాలో ఎస్సై రాములు ఆయన సిబ్బంది, ఆదివారం విధులు నిర్వహిస్తుండగా, స్కూటీ వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు కుటుంబ సభ్యులు మూడు హెల్మెట్లు ధరించి ప్రయాణించడం చూసి, వారిని అభినందించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే ప్రయాణం చేయాలని, భద్రత కోసమే హెల్మెట్, భార్య తాయుత ప్రయాణానికి నిదర్శనమనీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాములు, ఏఎస్ఐ జగన్, కానిస్టేబుల్ ప్రదీప్, పాండే పాల్గొన్నారు

ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు పాఠశాలకు ప్రచారం
చర్యలు తీసుకోవడంలో నిద్రపోతున్న విద్యాశాఖ

● వివరణ కోరుతూ నోటీసులు ఇచ్చినా పట్టించుకోని ఉపాధ్యాయుడు -భయపడుతున్నారా అధికారులు?

● హనుమకొండ జిల్లా దామెర మండలం పులుకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడి వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

● సదరు ఉపాధ్యాయుడు ప్రభుత్వ సేవలో ఉంటూనే సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

● ఆరోపణ ఏమిటి?

హన్మకొండ , జోర్దార్ ప్రతినిధి:సామాజిక కార్యకర్తలు చెబుతున్న ప్రకారం, సదరు ఉపాధ్యాయుడు గత ంలో ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ పట్టుబడ్డారనే ఆరోపణ ఉంది.
సర్వీస్ నిబంధనలు లెక్క చేయకుండా అతను తన ప్రైవేట్ ఈవెంట్ కార్యక్రమాలు నిర్భయంగా చేస్తున్నాడని విషయము అందరికీ తెలిసిందే...
ఆ విషయంపై అప్పట్లోనే ఫిర్యాదు చేసినా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోలేదని వారు చెబుతున్నారు.ఇప్పుడు కూడా తన స్టేటస్ సందేశాల ద్వారా ఒక ప్రైవేటు పాఠశాలకు ప్రత్యేకంగా



ప్రచారం చేస్తున్నారనే ఆరోపణ వినిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ, ప్రైవేటు విద్యా సంస్థకు ప్రచారం చేయడం సేవా నిబంధనలకు విరుద్ధం కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారమా?

ప్రభుత్వ సేవలో ఉండి, ప్రభుత్వ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రచారం చేసే విధంగా స్టేటస్ సందేశాలు పెట్టడం తప్పు కాదా? అని సామాజికవేత్తలు నిలదీస్తున్నారు.
తనను ఎవరేమీ చేయలేరనే ధీమాతో వ్యవహరిస్తున్నారనే ఆరోపణ కూడా వారి నుంచి వస్తోంది.

షోకాజ్ నోటీసులు ఏమయ్యాయి?

ఈ వ్యవహారంపై హనుమకొండ జిల్లా విద్యాధికారి వివరణ కోరుతూ పత్రం ఇచ్చారని సమాచారం.
అంతకు ముందు మండల విద్యాధికారి కూడా వివరణ కోరుతూ షోకాజ్ పత్రం ఇచ్చారని చెబుతున్నారు.
కానీ ఆ పత్రాలకు సదరు ఉపాధ్యాయుడు సరిగా స్పందించలేదనే ఆరోపణ ఉంది. ఆ పత్రాలపై తదుపరి చర్య ఏమైందో అధికారులు చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.
కొసమెరుపు ఏంటంటే సదరు సోకాజ్ పత్రాలు ఇస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు కానీ అధికారులు నిజానికి ఆ పత్రాలు ఇచ్చినట్టు కనిపించడం లేదు.. దీంతో సదరు ఉద్యోగికి భయం అనేది లేకుండా పోయింది

అధికారులు భయపడుతున్నారా?

సొమ్ము ఒకరి దగ్గర, సేవ మరొకరికి అనే విధంగా ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడిపై చర్య తీసుకోవడానికి జిల్లా అధికారులు భయపడుతున్నారని సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు.
అధికారుల మౌనమే ఉపాధ్యాయుడికి ధైర్యాన్ని ఇస్తోందా? అనే అనుమానం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

సదురు ఉపాధ్యాయుని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్

ప్రభుత్వ సేవలో ఉండి సేవా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయుడిని వెంటనే సేవ నుంచి నిలిపివేయాలని సామాజిక కార్యకర్త రాధాకృష్ణ డిమాండ్ చేశారు.
విచారణ జరిపి, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ప్రభుత్వానికి ప్రశ్నలు

● వివరణ కోరుతూ ఇచ్చిన పత్రాలపై ఇంతవరకు ఏ చర్య తీసుకున్నారు?

● ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేయవచ్చా?

● సేవా నిబంధనలు సామాన్య ఉపాధ్యాయుడికి మాత్రమే వర్తిస్తాయా?

● పులుకుర్తి పాఠశాల విద్యార్థుల చదువు బాధ్యత ఎవరిది?

ముగింపు డిమాండ్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ఉపాధ్యాయుడే ప్రైవేటు పాఠశాలకు ప్రచారం చేస్తే, పేద విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది?
ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ నిద్ర వీడి, స్పష్టంగా కనిపిస్తున్న సాక్ష్యాల్ ఆధారంగా అతనిపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి తద్వారా ఉపాధ్యాయ లోకానికి నిబంధనలు అతిక్రమిస్తే గట్టి చర్యలు తప్పవని ఒక గట్టి సందేశాన్ని ఇవ్వాలి... ఇలా ప్రభుత్వ ఉద్యోగులు అయ్యుండి ప్రైవేట్ వాణిజ్య కార్యక్రమాలలో పాల్గొంటున్న వారందరిపై పూర్తివిచారణ జరిపి కఠిన చర్యలు చేపట్టాలి

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర
ప్రధాన కార్యదర్శిగా గడ్డం ఇందుప్రియ



కామారెడ్డి,(జోర్దార్ ప్రతినిధి)కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆదివారం పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.
మహిళా కాంగ్రెస్‌ను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంతో పాటు మహిళల సమస్య ల పరిష్కారం, సాధికారత కోసం కృషి చేస్తానని ఇందుప్రియ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో టీపీ సీసీ ఎస్సీ సెల్ కార్యదర్శి పిడుగు మమతతో పాటు నిత్య, గీత,ప్రవళిక, వనిషా, మమత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి కెమికల్ హనుమాన్ ఆలయంలో
లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



● ప్రధాన అర్చకుడు రామ్ బట్ల హరీష్ శర్మ.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:లోక కళ్యాణార్థం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కెమికల్ హనుమాన్ ఆలయంలో కార్తీక మాసంలో శివ కేశవులకు ప్రీతికరమైన పవిత్ర వైకుంఠ కార్తీక చతుర్దశిని పురస్కరించుకొని , సోమవారం సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించే చంద్ర మౌలేశ్వరుడి అభిషేకంతో పాటు, లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని హరి హరుల ఆశీస్సులు, సంకటమోచన ఆంజనేయుని కృపా కటాక్షాలు పొందాలని ఆలయ ప్రధాన అర్చకులు రామ్భట్ల హరీష్ శర్మ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

వికారాబాద్,జోర్దార్ ప్రతినిధి:మర్పల్లి మండలం భూచన్‌పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. కుంటేళ్లు గోపాల్--పెంటమ్మ, లసుపురం భాగ్యమ్మ--జనార్దన్ రెడ్డి దంపతుల నూతన గృహప్రవేశాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ యాదవ్,



నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల
సృష్టిలో ఐదుగురి అరెస్ట్



● బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి మండల పరిధిలోనీ వివిధ గ్రామాలలో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాల సృష్టిలో ప్రధాన నిందితులుగా ఉన్న ఐదుగురిని అరెస్టు చేశామని, ఒకరు పరారీలో ఉన్నారని బెల్లంపల్లి రూరల్ సిఐ హనూక్ తెలిపారు.
ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు, ఎంపీ ఓ గుమ్ముల కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేయగా, ఎంపీ ఓ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న చిందం శ్రీనివాస్, పలువురు పంచాయతీ కార్యదర్శుల డిజిటల్ సంతకాలను దుర్వినియోగం చేస్తూ, నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, వేలాది రూపాయలు తీసుకొని జారీ చేసినట్లు నిర్ధారించారు.
బూదా కుర్దు గ్రామ కారోబార్ చిందం రవి సహకారంతో 16 మందికి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు తయారుచేసి డబ్బులు తీసుకొని అందించగా, పెరిక పల్లి గ్రామంలో మరో 11 నకిలీ పత్రాలు సృష్టించి, ఒకటి స్థానికంగా ఇచ్చి, మిగతా పది పెద్దపల్లికి పంపించినట్లు తెలిసిందని తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శుల ప్రమేయం లేకుండానే, డిజిటల్ సంతకాలను ఉపయోగించినట్లు తెలిపారు.
ఈ వ్యవహారంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ సానిటరీ ఇన్స్పెక్టర్ వైకుంఠం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది ఆనంద్, సాగర్, గోదావరిఖని మీసేవ ఆపరేటర్ నరేందర్ ప్రమేయం ఉన్నట్టుగా గుర్తించామని,నకిలీ మరణ ధ్రువీకరణ సర్టిఫికెట్లను తయారుచేసి ఒక్కొక్కటి 10 వేల నుండి 15వేల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ కేసుతో సంబంధం ఉన్న ఐదుగురిని అరెస్టు చేయగా, మంచిర్యాలకు చెందిన వ్యక్తి వైకుంఠం పరారీలో ఉన్నాడని ఆయనను పట్టుకునేందుకు గాలిస్తున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో పాఠాలు చెప్పాల్సినవారు కార్యాలయాల్లోనే!
బోధన కాగితాల పైనే

● జిల్లాలో ఉపాధ్యాయుల కొరతకు కారణం ఎవరు?

(రాజన్న సిరిసిల్ల జిల్లా జోర్దార్)జిల్లాలో పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడటం వెనుక కార్యాలయాల్లో పని చేయడమే కారణమని పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిజాయితీగా పనిచేసేవారిపై భారం:

ఒకవైపు చాలామంది ఉపాధ్యాయులు నిర్ణయించిన సంఖ్య కంటే ఎక్కువ మంది పిల్లలకు ప్రతి రోజూ పాఠాలు చెబుతూ శ్రద్ధతో పనిచేస్తున్నారు. సెలవులు కూడా సరిగా దొరకడం లేదని వారు చెబుతున్నారు. వారి బాధలను పట్టించుకునేవారు లేరని వారి ఆవేదన.

కార్యాలయాల్లో తిష్ట:

మరోవైపు కొందరు ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లకుండా మండల విద్యా వనరుల కేంద్రాల్లోను, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోను పనులు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. వారికి అక్కడ పనిచేయడానికి తగిన అధికారిక ఉత్తర్వులు ఉన్నాయా అనేది స్పష్టంగా తెలియడం లేదని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు.

పనుల కేటాయింపుల్లో అనుమానాలు:

జిల్లా కార్యాలయంలో కొందరు ఉపాధ్యాయులు పని సర్దుబాట్లు, ఇతర సున్నితమైన పనులను చూస్తున్నారని, ముఖ్యమైన సమాచారం, సంకేత పదాలు ఒకరిద్దరి చేతిలోనే ఉండటం సరికాదని ఉపాధ్యాయులు అంటున్నారు. జిల్లా విద్యాశాఖ అంతర్జాల స్థలం నిర్వహణ కూడా ఉపాధ్యాయుల చేతిలో ఉండటంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా తప్పు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు అడుగుతున్నారు.

క్షేత్ర పనులు మరుగున:

క్షేత్రస్థాయిలో పాఠశాలలకు వెళ్లి సమాచారం సేకరించాల్సినవారు కూడా పాఠశాలలకు వెళ్లడం లేదని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. దీని వల్ల ప్రధానోపాధ్యాయులే స్వయంగా మండల కేంద్రాలకు వెళ్లి సమాచారం అందించాల్సి వస్తున్నదని వారు వాపోతున్నారు. ప్రతి పాఠశాలకు వెళ్లి సమాచారం సేకరించే ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వుల అమలు ఎక్కడ?

ఏ ఉపాధ్యాయుడు కూడా కార్యాలయాల్లో పనిచేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిందని ఉపాధ్యాయులు గుర్తుచేస్తున్నారు. అయినా జిల్లాలో ఆ ఉత్తర్వులు అమలు కావడం లేదని వారి ఆరోపణ.

ఉపాధ్యాయుల డిమాండు:

కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరినీ వెంటనే పాఠశాలలకు పంపాలని, కార్యాలయ పనులను కార్యాలయ సిబ్బందికే అప్పగించాలని, పాఠశాలల్లో కొరతను తీర్చాలని ఉపాధ్యాయులు డిమాండు చేస్తున్నారు.

తూర్పు కోటలో రెండు రేషన్ షాపులు సీజ్

● విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

● డీలర్‌పై చర్యలకు సిద్ధం



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:ఖిలా వరంగల్ మండలం తూర్పు కోట ప్రాంతంలోని రేషన్ షాపులపై శని వారం విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో షాపు నంబర్లు 4318040, 431 8041లో తనిఖీలు చేపట్టారు. అధికారులు తనిఖీ లకు వచ్చిన సమయంలో డీలర్ ఎడ్ల సూర్యనా రాయణ అందుబాటులో లేకపోవడంతో గ్రామ పాలన అధికారిని పిలిపించి ఆయన సమక్షంలో షాపులు తెరిపించారు. స్టాక్ రిజిస్టర్లు, ఇ-పాస్ యంత్రాలు, బియ్యం, ఇతర సరుకులను పరిశీలి ంచిన అనంతరం రెండు షాపులను సీజ్ చేశారు. నిబంధనల ప్రకారం డీలర్‌పై చర్యలు తీసుకుం టామని అధికారులు తెలిపారు.
అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్,చిన్నజీయర్ స్వామి



వరంగల్,జోర్దార్ ప్రతినిధి:వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి,శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి సందర్శించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తలు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.
గవర్నర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదా శీర్వచనం అందించి అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను బహూకరించారు.
అనంతరం చిన్నజీయర్ స్వామి గోశాలను సంద ర్శించి గోవులకు గ్రాసం అందించారు. వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల య మహామండపంలో భక్తులను ఉద్దేశించి అను గ్రహ భాషణం చేశారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, దా స్యం వినయభాస్కర్, బీజేపీ వరంగల్ జిల్లా అధ్య క్షుడు గంటా రవికుమార్ తదితరులు పాల్గొన్నా రు. ఆదివారం కావడంతో అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఇంగ్లీషు ఒలంపియాడ్‌లో మంజునాథ్‌కు ప్రథమ బహుమతి



(జోర్దార్ ప్రతినిధి- వరంగల్)వరంగల్ నగరంలో శం భునిపేట ప్రభుత్వ పాఠశాల వేదికగా ఇంగ్లీషు లాంగ్వేజి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీషు ఒలంపియాడ్ పరీక్షలలో కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి మంజునాథ్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహేష్ నాయక్, మండల విద్యాశాఖ అధికారి వెంకట య్య, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉల్లాస్ కో-ఆర్డినేటర్ నాగేశ్వరరావు తదితర అతి ధుల చేతులమీదుగా విద్యార్థి మంజునాథ్ బహు మతిని అందుకోవడం జరిగింది.
అక్షరాలను ఆలోచనలుగా మలిచి, ఆలోచనలను ఆత్మవిశ్వాసపు రెక్కలుగా విప్పిన మంజునాథ్ విజ యం ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలకు, అక్కడి విద్యార్థుల అంకితభావానికి నిలువెత్తు నిదర్శనం. భాషా సరిహద్దులను చెరిపేస్తూ, ప్రప ంచంతో సంభాషించే శక్తిని అందించే ఆంగ్ల నైపుణ్యంలో మంజునాథ్ చూపిన ప్రతిభ తోటి విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తిమంత్రంగా నిలు స్తోంది.
ఈ విజయం వెనుక ఉన్న మార్గదర్శక త్వం ఎంతో విలువైనది.
మంజునాథ్‌కు గైడ్ టీచ ర్‌గా నిలిచి, పట్టుదలను, పదునైన ఆలోచనను నూరిపోసిన ఉపాధ్యాయుడు పోగు అశోక్‌ని , విద్యార్థి మంజునాథ్‌ని పాఠశాల ఉపాధ్యాయులు రాజమౌళి, శ్రీనివాసులు, తిలక్, విశ్వప్రసాద్, గౌస్, రవీందర్ రెడ్డి, కరుణ కుమా రి, పావని తదితరులు అభినందించారు.

జిల్లాలో 98.5 శాతం పల్స్ పోలియో లక్ష్యం పూర్తి



● ఇంటింటి సర్వే ద్వారా టీకాలు వేయాలి

● డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:హనుమకొండ జిల్లా లో సబ్ నేషనల్ పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్ప య్య తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల ద్వారా ఐదేళ్లలోపు చిన్నారు లకు పోలియో చుక్కలు వేయించారు. ఇప్పటి వరకు 83,384 మంది చిన్నారులకు చుక్కలు వేయగా, 98.5 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు వెల్లడించారు.
కార్యక్రమంలో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య హనుమ కొండ జిల్లాలోని పోలియో కేం ద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వ్యాక్సిన్ నాణ్యత,కోల్డ్‌చైన్ నిర్వహణ,పిల్లలకు వేలి పై మార్కింగ్,రికార్డుల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు.రాష్ట్ర పరిశీలకుడు ఫణీంద్ర జోషి పలు పోలియో కేంద్రాలను సందర్శించారు. ఇంకా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నా రుల కోసం రెండు రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించాలని డాక్టర్ అప్పయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు.ఐదేళ్లలోపు ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపో కూడదని,ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని వందశాతం విజయవంతం చేయాలని కోరారు.

దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలి



● పుట్ట మధూకర్

ముత్తారం,జోర్దార్ ప్రతినిధి:నవంబర్ 29న కరీంనగ ర్ జిల్లా అలుగునూరులో నిర్వహించే దీక్షా దివస్ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు,అభిమానులు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయ వంతం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.ఆదివారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో ప్రచారంలో భాగంగా విసూత్నంగా వాల్ రైటింగ్ నిర్వహి ంచారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వంలో జరిగే సభ ద్వారా తెలంగాణ ఉద్యమ చరిత్ర,పదేళ్ల అభివృద్ధి,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై యువతకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. మంథని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున సభ తరలిరావాలని పిలుపు నిచ్చారు

తాంసి బస్టాండ్ వద్ద రైల్వే అండర్ పాస్ పనులు



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:ఆదిలాబాద్‌లోని తాంసి బస్టాండ్ సమీపంలో రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ ప్రాంతంలో ప్రజలు, వాహనదారుల రాకపోకలకు మరింత సౌకర్యం కల్పించే లక్ష్యంతో పనులు చేపట్టారు. అండర్‌పాస్ నిర్మాణం పూర్తయితే రైల్వే మార్గం వద్ద ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు రాకపోకలు సులభతరం కాను న్నాయి. పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నారులకు చిన్ననాటి నుంచే సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలి



● కూచిపూడి నృత్య శిక్షకురాలు గంద్రత్ అవంతిక

ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:చిన్నతనం నుంచే పిల్ల లకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలపై అవగాహన కల్పించాలని కూచిపూడి నృత్య శిక్షకురాలు గంద్రత్ అవంతిక అన్నారు. జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆదిలాబాద్‌లో సంప్రదాయ కూచిపూడి నృత్య పోటీల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అవంతిక మాట్లాడుతూ, శాస్త్రీ య నృత్యకళలు పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవి శ్వాసం, కళాత్మక ప్రతిభను పెంపొందిస్తాయని తెలిపారు.చిన్నారులకు సంప్రదాయ కళలపై ఆసక్తి పెంచేందుకు ఇలాంటి పోటీలు, కార్య క్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.తమ నృత్య శిక్షణ శిబిరం నుంచి డిసెంబర్‌లో నిర్వ హించనున్న అంతర్జాతీయ నృత్య ప్రదర్శనకు ఆరుగురు విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

పోసిని వెంకట స్వామి కుటుంబానికి కోటి రూపాయల చెక్కును అందించిన యూనియన్ బ్యాంక్ అధికారులు



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణ హను మాన్ బస్తి కి చెందిన సింగరేణి కార్మికుడు పోసిని వెంకటస్వామి, గత మార్చి 23వ తేదీన బొక్కల గుట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచ ెందగా, వెంకటస్వామి స్థానిక యూనియన్ బ్యాం కులో నెలవారి వేతనం పొందేందుకు అకౌంటు పొంది నామినీగా భార్య సుమలత ఉన్నందున, ప్రమాద బీమా కలిగి ఉన్నందున వెంకటస్వామి భార్యకు బీమా డబ్బులు కోటి రూపాయల చెక్కు ను బ్యాంకు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్, సీని యర్ మేనేజర్ తరుణ్ సింగ్, బ్యాంకు ఆర్డిఓ విజయ్ సంజయ్, చెక్కును శనివారం అంది ంచారు.ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్ మాట్లాడుతూ, సింగరేణి కార్మి కులే కాకుండా బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావును హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదివారం మర్యాద పూర్వ కంగా కలిశారు. హనుమకొండ నక్కలగుట్టలోని టీజీవీన్పీడీసీఎల్ అతిథి గృహం వద్ద జరిగిన ఈ భేటీలో కలెక్టర్ ఆయనకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ గవ ర్నర్ దువ్వూరి సుబ్బారావుతో కలెక్టర్ కొద్దిసేపు మర్యాద పూర్వకంగా మాట్లాడారు.
ప్రముఖ ఆర్థికవేత్తగా, ఆర్బీఐ మాజీ గవర్నర్‌గా దేశ ఆర్థిక రంగంలో విశేష సేవలందించిన ఆయనను కలెక్టర్ కలవడం ప్రాధాన్యత సంతరి ంచుకుంది.

సోషల్ మీడియా ఫేక్ ప్రకటనలతో అప్రమత్తంగా ఉండాలి

● సైబర్ మోసాలకు గురైతే 1930కు ఫిర్యాదు చేయాలి

● సీఐ సునీల్ కుమార్



ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలను నమ్మి ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని ఆదిలాబాద్ వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, అధిక లాభాలు, సుల భంగా రుణాలు ఇప్పిస్తామంటూ వచ్చే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అధిక లాభాలు, రుణాల పేరుతో సైబర్ నేరగాళ్లు ఇద్దరు మహిళలను మోసం చేసి రూ.5.42 లక్షలు కాజేశారని తెలి పారు. బాధితులు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రూ.2.50 లక్ష లను బ్లాక్ చేసినట్లు వెల్లడించారు.
సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

ముహూర్తాల కంటే తల్లీబిడ్డల ఆరోగ్యమే ముఖ్యం



● సహజ ప్రసవాలపై అవగాహన పెంచాలి

● డీఎంహెచ్ఓ సాధన

ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)ముహూర్తాల పేరుతో ముందస్తు ఆపరేషన్లు చేయించుకోవడం కంటే తల్లీబిడ్డల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) సాధ న సూచించారు. సహజ ప్రసవాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు.
ఆదిలాబాద్‌లో రిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, రెడ్‌క్రా స్ సొసైటీ ఆధ్వర్యంలో నేషనల్ వైడ్‌వాక్ ఫర్ నేచురల్ బర్తింగ్ పేరుతో అవగాహన ర్యాలీ నిర్వ హించారు.ఈ సందర్భంగా సాధన మాట్లాడుతూ, వైద్యపరమైన అవసరం ఉన్నప్పుడే సిజేరియన్ ప్రసవాలు చేయించుకోవాలని, సాధ్యమైనంతవ రకు సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని తెలి పారు.సహజ ప్రసవం తల్లీబిడ్డల ఆరోగ్యానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ ర్యాలీ ద్వారా సహజ ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి జైలు శిక్ష



● బాధితురాలికి రూ.10 లక్షల పరిహారం

● ఎస్పీ స్నేహమోహరా

వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి)బాలికపై లైంగిక దాడి కి పాల్పడిన కేసులో నిందితుడికి న్యాయస్థానం 20 సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల పరిహారం మంజూరు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ స్నేహమోహరా తెలిపారు.తాండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో నమోదైన క్రైమ్ నంబ ర్ 76/2017 కేసులో బండమీది నరసింహులుపై విచారణ పూర్తయింది. నేరం రుజువు కావడంతో వికారాబాద్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి పి. ప్రదీప్ నాయక్ 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసు దర్యాప్తులో అప్పటి తాం డూరు ఎస్‌హెచ్ఓ ఎం. వెంకటరామయ్య, డీఎస్పీ ఎం. రామచంద్రుడు, ప్రస్తుత ఎస్‌హెచ్ఓ జి.ప రమేశ్వర్ గౌడ్ కీలకంగా వ్యవహరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మొరాజ్ ఫిరదోస్, భరోసా కేంద్రం సిబ్బంది బాధితురాలికి న్యాయ సహకారం అందించారు.
కేసులో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధి కారులు,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.
మహిళలు,బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్ తెలుగు దినపత్రిక
JORDAR TELUGU DAILY
అవినీత అంతం - మా పంతం

ప్లాస్టిక్ కవర్లలో కల్లు.. ఆరోగ్యానికి చిల్లు!

● ఆదిలాబాద్‌లో ప్లాస్టిక్ కవర్లలో మందు కల్లు విక్రయాలు

● ప్రజారోగ్యానికి ముప్పు



ఆదిలాబాద్,(జోర్దార్ ప్రతినిధి)ఆదిలాబాద్ జిల్లాలో కల్తీ కల్లు దందా కొత్త రూపం సంతరించుకుంది. ఇప్పటివరకు సీసాలు, క్యాన్లలో విక్రయించిన మందు కల్లును ప్రస్తుతం నాసిరకం ప్లాస్టిక్ కవర్లలో నింపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్ (స్టీహెచ్), డైజోఫాం వంటి మత్తు పదార్థాలు, రసాయనాలతో తయారుచేస్తున్న కృత్రిమ కల్లు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.జిల్లా కేంద్రంలోని కల్లు సొసైటీ డిపో నుంచి తొమ్మిది పావులకు కల్లు సరఫరా చేసేందుకు అనుమతులు ఉండగా, పట్టణంలోని పలు వార్డులకు అనధికార దుకాణాల ద్వారా కూడా సరఫరా జరుగుతున్నట్లు సమాచారం. జిల్లాలో 123 కల్లు దుకాణాలతో పాటు సుమారు 160 వరకు అనధికార విక్రయ కేంద్రాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తక్కువ ఖర్చు, సులభమైన రవాణా కారణాలతో వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లలో కల్లు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు

తెలంగాణ ఎక్సైజ్ నిబంధనల ప్రకారం అనుమతి పొందిన డిపోలు, కల్లు కాంపౌండ్లలో సీసాలు, క్యాన్లు, కుండలు, చెంబుల ద్వారా కల్లు విక్రయించాలి. ప్లాస్టిక్ కవర్లలో నింపి అమ్మడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటున్నారు.మరోవైపు నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగం కూడా ఆందోళన కలిగిస్తోంది.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం

నాసిరకం ప్లాస్టిక్ కవర్లలో కల్లు నింపి ఎండలో రవాణా చేయడం వల్ల హానికర రసాయనాలు పానీయంలోకి చేరే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అల్ప్రాజోలం, సీహెచ్ వంటి పదార్థాలు కలిపిన కల్లు సేవించడం వల్ల ఫిట్స్, మానసిక స్థితి దెబ్బతినడం, కాలేయం, మూత్రపిండాల సమస్యలు తలెత్తవచ్చని చెబుతున్నారు. దీర్ఘకాలికంగా హానికర రసాయనాలకు గురికావడం వల్ల హార్మోన్ల అసమతుల్యత, సంతానలేమి వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సీఎంఆర్ అక్రమాలపై ఈడీ నజర్

రైస్ మిల్లర్లలో కలకలం

● 14.36 కోట్ల విలువైన ధాన్యం అక్రమ నిల్వలు

● మిల్లు యజమాని అరెస్ట్



ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు దృష్టి సారించడంతో రైస్ మిల్లర్లలో కలకలం మొదలైంది.ఇప్పటికే విజిలెన్స్ అధికారులు నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లో తనిఖీలు నిర్వహించి అక్రమాలను గుర్తించడంతో పాటు కేసులు నమోదు చేశారు. ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సిన ధాన్యాన్ని కొందరు మిల్లర్లు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నట్లు విచారణలో వెల్లడైంది.ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ నివాసంలో శుక్రవారం ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించి, రెండు రైస్ మిల్లులకు సంబంధించిన కీలక పత్రాలను సేకరించినట్లు సమాచారం.

రూ.14.36 కోట్ల ధాన్యం అక్రమ నిల్వలు

కడెం మండలం పెద్దూరు గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ, అన్నపూర్ణ రైస్ మిల్లులో సుమారు 3,925 మెట్రిక్ టన్నుల ధాన్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు గుర్తించారు. దీని విలువ రూ.14.36 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు.ఈ వ్యవహారంపై జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ సుధాకర్ కడెం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు మిల్లు యజమాని గుండ ప్రసాద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఖానాపూర్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

ఈడీ సోదాలు,విజిలెన్స్ విచారణలు,పోలీసు కేసులతో సీఎంఆర్ అక్రమాల వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

పల్స్ పోలియోలో 96.43 శాతం లక్ష్య సాధన



కమలాపూర్,జోర్దార్ ప్రతినిధి:కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వివిధ గ్రామాల్లో గ్రామ సర్పంచుల చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్‌తో కలిసి డాక్టర్ రోహిత్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబాల అప్పయ్య శ్రీరాములపల్లి,గూనిపర్తి, మాదన్నపేట,శనిగరం గ్రామాలను సందర్శించి కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కమలాపూర్ పీహెచ్‌సీ పరిధిలో మొత్తం 4,422 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, 4,264 మందికి చుక్కలు వేసి 96.43 శాతం లక్ష్యాన్ని సాధించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు డాక్టర్ అరుణ్,డాక్టర్ మానస, డాక్టర్ మాధవి, డాక్టర్ రమ్య, హెచ్‌ఈఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు అమృత, వెంకటరమణారెడ్డి, ప్రభాకర్, స్టాఫ్ నర్సులు శాలిని, ప్రమీల, సరిత, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమోహన్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో 4,221

కొత్త పెన్షన్లు మంజూరు చేశాం

● పొడితల ప్రణవ్

● ఆధారాలతో నిరూపించిన కాంగ్రెస్ ఇన్‌చార్జి



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:పేదలకు అందించే సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొడితల ప్రణవ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో 4,221 కొత్త పెన్షన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆదివారం హుజూరాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌశిక్ రెడ్డి సొంత గ్రామమైన వీణవంకలోనే 28 కొత్త పెన్షన్లు మంజూరు చేసినట్లు లబ్ధిదారుల వివరాలతో వెల్లడించారు. నియోజకవర్గంలో 1,980 వితంతు, 1,133 వికలాంగ, 553 గీత కార్మిక, 145 చేనేత, 311 ఒంటరి మహిళల పెన్షన్లు మంజూరు చేసినట్లు వివరించారు. అలాగే 33,158 మంది రైతులకు రూ.248.5 కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు.

పెన్షన్ల విషయంలో ఆధారాలు చూపిస్తే రాజీనామా చేస్తానన్న కౌశిక్ రెడ్డి తన మాట నిలబెట్టుకోవాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ముఖ్య మంత్రిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫార్మసీ కౌన్సిల్‌లో పారదర్శకతకు

సంస్కరణలు చేపట్టాలి



● ఫార్మసిస్టుల అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

● ప్రవీణ్ బొమ్మెర

కామారెడ్డి,జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించి ఫార్మసీ వృత్తి ప్రమాణాలను కాపాడేందుకు సమగ్ర సంస్కరణలు చేపట్టాలని సీనియర్ ఫార్మసిస్ట్, ప్రజారోగ్య కార్యకర్త ప్రవీణ్ బొమ్మెర ప్రభుత్వాన్ని కోరారు. కొందరు ఫార్మసిస్టులు తమ రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను ఇతర మందుల దుకాణాల లైసెన్సుల కోసం వినియోగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఫార్మసిస్టులు విధుల్లో వాస్తవంగా సేవలు అందిస్తున్నారా లేదా అన్న అంశాన్ని ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీ చేయాలని,తప్పుడు అఫిడవిట్లపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించాలని సూచించారు.ఫార్మసీ చట్టం, జనవిశ్వాస్ సవరణ చట్టం--2023 నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.

యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ నివారణ, షెడ్యూల్ హెచ్-1 మందుల పర్యవేక్షణలో ఫార్మసిస్టుల పాత్రను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఫార్మసీ కౌన్సిల్, ఔషధ నియంత్రణ విభాగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు సురక్షితమైన ఔషధ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాంపూర్‌లో జయన్న ఫౌండేషన్

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఫౌండేషన్ వ్యవస్థాపకులు జైపాల్ రెడ్డి, చైర్మన్ సరిత ప్రారంభించారు.ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 24 గంటలు పనిచేసేలా ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం రూ.3కే ఐదు లీటర్ల నీటిని అందిస్తున్నామని, గ్రామస్తులకు రూ.100 బ్యాలెన్స్‌తో ఉచిత వాటర్ కార్డులు పంపిణీ చేస్తున్నామని వివరించారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 7 వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 1,300 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు. పేదలకు వివిధ రకాల వైద్య చికిత్సలు, సుమారు 4 వేల నుంచి 5 వేల వరకు ఉచిత శస్త్రచికిత్సలు చేయించామని వెల్లడించారు. వచ్చే నెల మొదటి వారంలో రాంపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు.

అలాగే 12 ప్రభుత్వ పాఠశాలల్లో వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల మరమ్మతులు చేయించడంతో పాటు విద్యార్థులకు 2 వేల వాటర్ బాటిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలోని పేద కుటుంబాల కోసం 20 ఫ్రీజర్ బాక్సులు అందుబాటులో ఉంచామని, రాంపూర్‌లో అంతిమయాత్ర రథాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఫౌండేషన్ చైర్మన్ సరిత మాట్లాడుతూ విద్య, వైద్యం, స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పలు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముశం సంగీత గణేష్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వన్నాల శివాజీ, ప్రజలు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 24న

సత్యనారాయణ స్వామి వ్రతం





● భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలి

● ఆలయ కమిటీ అధ్యక్షుడు గందే శ్రీనివాస్

హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:హుజూరాబాద్ పట్టణంలోని రంగనాయకుల గుట్ట శ్రీ పాటిమిడి ఆంజనేయ స్వామి జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈ నెల 24వ తేదీ మంగళవారం కార్తీక శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించ నున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఉదయం 10.05 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభ మవుతాయని పేర్కొన్నారు. వేదోక్త ఆచార సంప్రదాయాల ప్రకారం వ్రత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు స్వామివారి ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కార్తీక మాసంలో పౌర్ణమి రోజున నిర్వహించే ఈ పవిత్ర వ్రతంలో పాల్గొనడం ద్వారా ఆధ్యాత్మిక ప్రశాంతత,దైవానుగ్రహం లభిస్తాయని భక్తుల విశ్వాసమని పేర్కొన్నారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో హాజరై శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు గందె శ్రీనివాస్,నిర్వాహకులు కోరారు.వ్రతానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9391239094, 9393516162 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పోలియో రహిత సమాజ నిర్మాణానికి

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



● ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి

● ఎంపీ కడియం కావ్య

హనుమకొండ,జోర్దార్ ప్రతినిధి:పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని, ఐదేళ్లలోపు చిన్నారు లందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.ఆదివారం హనుమకొండ ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. కలెక్టర్ కుమార్తె కు ఎంపీ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..2014లో భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ వ్యాధి మళ్లీ ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గతంలో పోలియో చుక్కలు వేసిన పిల్లలకు కూడా మరోసారి చుక్కలు వేయించాలని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాధారణ ప్రసవాలపై ఉన్న అపోహలను తొలగించి, వైద్యపరమైన అవసరం ఉన్నప్పుడే సిజేరియన్లు చేయాలని వైద్యులకు సూచించారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 84 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా 497 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాసరావు, వైద్యులు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికురాలిపై

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

● మున్సిపల్ కార్మికుల నిరసన

● అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ



హుజూరాబాద్,జోర్దార్ ప్రతినిధి:నల్లగొండ పట్టణంలో పారిశుద్ధ్య కార్మికురాలు చందుపట్ల రమణమ్మపై దాడికి పాల్పడిన బాలకృష్ణ, అతని తల్లిని వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎండీ అజ్జు, ప్రధాన కార్యదర్శి బోరుగాల కుమార్ డిమాండ్ చేశారు.

దాడిని నిరసిస్తూ ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన చేపట్టి,అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న కార్మికురాలిపై కత్తితో దాడి చేయడం అమానుషమని ఖండించారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాసపల్లి సరోజన, రామగిరి సులోచన, క్రాంతికుమార్, రెంటాల రాజేశ్వరి, కొలుగూరి కుమార్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అడవి శ్రీరాంపూర్‌లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలి



ముత్తారం,జోర్దార్ ప్రతినిధి:ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు కొనుగోళ్లు చేపట్టకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రానికి ఇన్‌చార్జిని కూడా నియమించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి తెలిపారు.

వర్ష సూచనల నేపథ్యంలో ధాన్యం తడిసిపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వ కొనుగోళ్లు లేక దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోతున్నారని పేర్కొన్నారు.

వెంటనే ఇన్‌చార్జిని నియమించి సహకార సంఘం, ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని అధికారులను రైతులు కోరుతున్నారు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
సోమవారం, నవంబర్ 23 2026

పంత్ సెంచరీ.. న్యూజిలాండ్‌పై భారత్ పట్టు.. చివరి రోజు 8 వికెట్లు తీస్తే చాలు!



నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ మ్యాచ్‌పై పట్టు సాధించే దిశగా అడుగులు వేసింది. న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు కోల్పోయి 119 పరుగులు చేసింది. ఇంకా 233 పరుగుల వెనుకంజలో ఉంది. చివరి రోజు భారత్ మరో 8 వికెట్లు పడగొడితే విజయం సాధించే అవకాశం ఉంది. అయితే పిచ్‌పై బౌలర్లకు పెద్దగా సహకారం లేకపోవడంతో మ్యాచ్ డ్రా అయ్యే అవకాశాలూ కనిపిస్తున్నాయి. భారత వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ మరోసారి తనదైన శైలిలో సెంచరీతో ఆకట్టుకున్నాడు. పంత్ శతకానికి తోడు ఇతర బ్యాటర్ల సహకారంతో భారత్ న్యూజిలాండ్‌పై 350 పరుగులకు పైగా ఆధిక్యం సాధించింది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్ల నష్టానికి 119 పరుగులు చేసింది. కివీస్ ఇంకా 233 పరుగుల వెనుకంజలో ఉండటంతో చివరి రోజు టీమిండియా మరో 8 వికెట్లు పడగొడితే విజేతగా నిలవనుంది.

భారత్ రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కష్టమైన పిచ్‌పై ఓపికగా ఆడుతూ, అవకాశం దొరికినప్పుడల్లా బౌండరీలు బాదాడు. ఫలితంగా రెండో ఇన్నింగ్స్ ముగిసే సమయానికి టీమిండియా 352 పరుగుల ఆధిక్యానికి స్కోర్‌ను పెంచుకుంది. ఇక 352 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌కు బుమ్రా ఆరంభంలోనే షాక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ రెండో బంతికే లాథమ్‌ను పెవిలియన్‌కు పంపడంతో కివీస్ ఒత్తిడిలో పడింది. ఆ తర్వాత నికోల్స్ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అయితే ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో అతడు ఇచ్చిన క్యాచ్‌ను ధ్రువ్ జురెల్ స్వల్ప దూరంలో అద్భుతంగా డైవ్ చేస్తూ అందుకున్నాడు. ఈ క్యాచ్ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచింది. రెండో వికెట్ పడిన తర్వాత డెవాన్ కాన్వే, ఎదుర్కొన్నారు.

స్థిరంగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు..



భారీగా తగ్గిన బంగారం ధర.. స్థిరంగా కొనసాగుతోంది. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, ఆదివారం ఉదయం 10 గంటలకు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,080గా ఉంది. అలాగే ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,650గా ఉంది. ఇక తగ్గిన వెండి ధర స్థిరంగా ఉంది. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.1.75 లక్షలకు చేరింది. ఇటీవల వరకు భారీగా పెరిగిన వెండి ధర.. క్రమక్రమంగా తగ్గుతూ వస్తుంది. నవంబర్ 13న కిలో వెండి ధర రూ. 1,95,000 ఉంది. నవంబర్ 16న రూ.5 వేలు తగ్గి రూ.1,90,0000గా ఉంది. ఇక నవంబర్ 18న మరో రూ.5 వేలు తగ్గింది. దీంతో ఆ ధర రూ.1,85,000గా ఉంది. నవంబర్ 19న మరో రూ.5 వేలు తగ్గింది. రూ.1,80,000గా ఉంది. నవంబర్ 20న ఇంకో రూ5 వేలు తగ్గింది. దాంతో కిలో వెండి ధర రూ.1,75,000గా ఉంది. నాటి నుంచి అదే ధర కొనసాగుతోంది. శుభ ముహూర్తాలు..మరో వైపు నవంబర్ 21 నుంచి శుభ ముహూర్తాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దాదాపు 50 జంటలు వివాహ వేడుక ద్వారా ఒక్కటి కానున్నాయి. దీంతో లక్షల కోట్లలో వ్యాపారం ఊపందుకోనుంది. అలాంటి వేళ.. బంగారం, వెండికి మంచి డిమాండ్ ఏర్పడనుంది.

భారత్, పాక్ మ్యాచ్‌లో టాస్ వివాదం.. ఏం జరిగిందంటే?



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత్-ఏ, పాకిస్థాన్-ఏ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ ఆరంభంలో చిన్న గందరగోళం తలెత్తింది. ఖతర్‌లోని దోహా వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్ టాస్ కోసం టీమిండియా-ఏ కెప్టెన్ తిలక్ వర్మ, పాకిస్థాన్-ఏ కెప్టెన్ అబ్దుల్ సమద్ గ్రౌండ్‌లోకి వచ్చారు. సమద్ హెడ్స్ కోరగా.. తిలక్ కాయిన్‌ను గాల్లోకి విసిరాడు. కాయిన్ నేలపై వాలగానే చూసిన రిఫరీ.. టెయిల్స్ పడిందని, భారత్ టాస్ నెగ్గిందని ప్రకటించాడు. అప్పుడే కెప్టెన్లు ఇద్దరూ కిందకు వంగి మరీ కాయిన్‌ను చూశారు. పడింది హెడ్స్ కాదని, టెయిల్స్ అని గుర్తించిన సమద్.. వెంటనే రిఫరీకి విషయం చెప్పాడు. రిఫరీ పరిశీలించి టాస్ తప్పుగా ప్రకటించానని అంగీకరించారు.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాక్.. బ్యాటింగ్ ఎంచుకుంది. 'మాకు మొదట బ్యాటింగ్ చేయాలని ఉంది. ఈరోజు మా జట్టులో గెలుస్తామన్న నమ్మకం బలంగా ఉంది. మరోవైపు పిచ్ డ్రైగా ఉంది. అందుకే బ్యాటింగ్ ఎంచుకున్నాం' అని సమాద్ తెలిపాడు. అనంతరం తిలక్ మాట్లాడుతూ.. తామూ బ్యాటింగ్ ఎంచుకోవాలని అనుకున్నామని చెప్పాడు. పిచ్ చాలా డ్రైగా ఉందని, కాబట్టి బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని వివరించాడు. అయితే ఎప్పటిలాగే టాస్ తరువాత భారత్, పాక్ కెప్టెన్లు షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదు.

తుది జట్లు ఇవే ..భారత్-ఏ: తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఆయుష్ బదోని, కుమార్ కుశాగ్ర (వికెట్ కీపర్) రింకూ సింగ్, సూర్యాంశ్ షెడ్గే, షాబాజ్ అహ్మద్, విప్రజ్ నిగమ్, హర్షత్ రాణా, ప్రిన్స్ యాదవ్. పాకిస్థాన్-ఏ: అబ్దుల్ సమద్ (కెప్టెన్), షమైల్ హుస్సేన్, మాజ్ సదాకత్, రోహైల్ నజీర్ (వికెట్ కీపర్), హసన్ నవాజ్, ఫర్హాన్ యూసఫ్, సాద్ మసూద్, ముహమ్మద్ ఇమ్రాన్ రంధవా, అహ్మద్ దానియల్, సుఫియాన్ ముకీమ్, అలీ రజా.

భారత్-పాకిస్థాన్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ మ్యాచ్.. 23 ఓవర్లకు పాక్ స్కోరు 142/3..



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్-2026లో భాగంగా పాకిస్థాన్, భారత్ మధ్య జరుగుతున్న వన్డే మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. దోహాలోని వెస్ట్ ఎండ్ పార్క్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది. గ్రూప్-బిలో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ ఎ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రస్తుతం పాకిస్థాన్ 23 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ కెప్టెన్ అబ్దుల్ సమద్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు మాజ్ సద్కత్ (59), హుస్సేన్ (33) తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే హుస్సేన్‌ను హర్షిత్ రాణా, సద్కత్‌ను సూర్యాంశ్ అవుట్ చేయడంతో పరిస్థితి మారింది. తర్వాత వచ్చిన నజీర్‌ను హర్షిత్ రాణా డకౌట్ చేశాడు. ప్రస్తుతం హసన్ నవాబ్ (36 బ్యాటింగ్), అబ్దుల్ సమద్ (8 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, ఆయుష్ బదోనీ, సూర్యాంశ్ ఒక్కో వికెట్ పడగొట్టారు ఈ మ్యాచ్‌లో టీమిండియా తరఫున తిలక్ వర్మ, వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, రింకూ సింగ్ వంటి ఆటగాళ్లు బరిలోకి దిగడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది (ఝాంఝు జబజూ =అంఅఅస్త్ర ఝాతీం 2026). ఈ టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ ఎ జట్టు నేపాల్‌పై 306 పరుగులతో భారీ విజయం సాధించింది. ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. గ్రూప్ దశలో తొలి రెండు స్థానాల్లో సాధిస్తాయి.

సెహ్వాగ్ చెత్త రికార్డు బ్రేక్ చేసిన టామ్ లాథమ్..



బేసిన్ రిజర్వ్ వేదికగా భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ ఘోరంగా విఫలమయ్యాడు. టీమిండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా ధాటికి రెండు ఇన్నింగ్స్‌లలోనూ పరుగుల ఖాతా తెరవకుండానే లాథమ్ పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో కివీస్ కెప్టెన్ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అంతేకాక టీమిండియా మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న రికార్డును లాథమ్ బ్రేక్ చేశాడు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ డకౌటైన మూడో కివీస్ కెప్టెన్‌గా లాథమ్ నిలిచాడు. గతంలో హ్యారీ కేవ్ (వెస్టిండీస్‌పై,1956), స్టీఫెన్ ఫ్లెమింగ్ (ఆస్ట్రేలియాపై, 1997)లు ఈ అవాంఛిత రికార్డును నెలకొల్పారు. భారత్‌పై డకౌటైన రెండో న్యూజిలాండ్ ఓపెనర్‌గా లాథమ్ నిలిచాడు. 2010లో అహ్మదాబాద్ టెస్టులో కివీస్ ఓపెనర్ టిమ్ మెకింతోష్ రెండు ఇన్నింగ్స్‌లలో డకౌట్ అయ్యాడు. అదేవిధంగా టెస్టుల్లో అత్యధిక సార్లు డకౌటైన నాలుగో ఓపెనర్‌గా లాథమ్ నిలిచాడు. టెస్టు కెరీర్‌లో ఇప్పటి వరకు లాథమ్ 16(వెల్లింగ్టన్ మ్యాచ్‌తో కలిపి) సార్లు డకౌట్ అయ్యాడు. ఇప్పటివరకు ఈ రికార్డు సెహ్వాగ్(15) పేరిట ఉండేది.

పాక్ ప్లేయర్లే కాదు.. ఆ దేశ అంపైర్లు కూడా ఓవరాక్షనే.. ఈ వీడియోనే సాక్ష్యం!



సాధారణంగా ఓవరాక్షన్‌కు పెట్టింది పేరు పాకిస్థాన్ ఆటగాళ్లు. ఏ క్రీడలో అయిన వారు అతిగా ప్రవర్తిస్తుంటారు. అది క్రికెట్‌లో కాస్తా ఎక్కువగా ఉంటుంది. ఇలా పాక్ ప్లేయర్లే ఓవరాక్షన్ చేస్తారనుకుంటే.. వారి జాబితాలో చేరాడు.. ఆ దేశ అంపైర్. ఇటీవల జరిగిన అంధుల క్రికెట్ ఆసియా కప్ 2026 ఫైనల్ మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. వారితో సంబరాల్లో పాల్గొన్న అంపైర్ ఒకరు.. భారత్‌ను రెచ్చగొట్టేలా జెట్ క్రాష్ సంకేతం చూపాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంధుల క్రికెట్ ఆసియా కప్ 2026 ఢాకా వేదికగా జరిగింది. ఫైనల్ వర్షం కారణంగా రద్దు అయినా.. ఇరు జట్లనూ సంయుక్త విజేతలుగా ప్రకటించలేదు. నెట్‌రన్‌రేట్ కారణంగా పాక్ విజేతగా ప్రకటించారు. టోర్నీ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయం సరైనది కాదంటూ ఈ ట్రోఫీ ప్రజెంటేషన్‌ను భారత్ బహిష్కరించింది. మరోవైపు ఇండియాపై ఏ స్థాయిలో గెలిచిన పాకిస్థాన్ సంతోషానికి హద్దులు ఉండవు. అలానే అంధుల క్రికెట్‌లో కూడా ఆసియా కప్ 2026 టైటిల్ గెలవడంతో సంబరాలు చేసుకున్నారు. ఏదైనా మ్యాచ్ లేదా టోర్నీలో విజేతగా నిలిస్తే ప్లేయర్లు షరామామూలే.

వెల్లింగ్టన్ టెస్టులో భారత్ పరుగుల విధ్వంసం.. 9 వికెట్లు సాధిస్తే టీమిండియాదే గెలుపు



బేసిన్ రిజర్వ్ స్టేడియం వేదికగా జరుగుతున్న భారత్, న్యూజిలాండ్ తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో పరుగుల వరద పారించారు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన 368 పరుగులకు దీటుగా బదులిచ్చిన భారత జట్టు ఏకంగా 720/9 పరుగుల భారీ స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు 352 పరుగుల ఆధిక్యం లభించింది. భారీ స్కోరుతో మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించిన భారత్, రెండో ఇన్నింగ్స్‌లోనూ కివీస్‌ను దెబ్బతీసేందుకు సిద్ధమైంది. భారత్ 720/9 వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్‌కు జస్ప్రీత్ బుమ్రా ఆరంభంలోనే షాక్ ఇచ్చాడు. కివీస్ కెప్టెన్ టామ్ లాథమ్‌ను పెవిలియన్‌కు పంపి భారత జట్టుకు కీలక వికెట్ అందించాడు. 352 పరుగుల భారీ ఆధిక్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఇప్పుడు కివీస్‌ను వీలైనంత త్వరగా ఆలౌట్ చేసి టెస్టులో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు న్యూజిలాండ్ బ్యాటర్లు వికెట్లు కాపాడుకుంటూ మ్యాచ్‌ను డ్రా దిశగా తీసుకెళ్లేందుకు ప్రయత్నించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం న్యూజిలాండ్ వికెట్ కోల్పోయి 53 పరుగులు చేసింది. కాగా, భారత తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ దూకుడుగా ఆడుతూ కేవలం 89 బంతుల్లో 16 ఫోర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ భారత ఇన్నింగ్స్‌కు మంచి ఊపు తీసుకొచ్చాడు. మరోవైపు కేఎల్ రాహుల్ ఎంతో ఓపికగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో పాతుకుపోయాడు. 290 బంతులు ఎదుర్కొన్న రాహుల్ 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 136 పరుగులు సాధించాడు. విదేశీ గడ్డపై మరో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడుతూ జట్టుకు బలమైన పునాది వేశాడు. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన దేవదత్ పడిక్కల్ సైతం అద్భుతంగా రాణించాడు. 175 బంతుల్లో 10 ఫోర్లతో 80 పరుగులు చేసి రాహుల్‌కు చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో భారత స్కోరు భారీగా పెరిగింది. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తనదైన శైలిలో దూకుడుగా ఆడాడు. 146 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 98 పరుగులు సాధించాడు. అయితే సెంచరీకి కేవలం రెండు పరుగుల దూరంలో ఔట్ కావడంతో తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. గిల్ సెంచరీ మిస్ కావడం అభిమానులను నిరాశపరిచింది. మిడిలార్డర్‌లో రిషబ్ పంత్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. కేవలం 153 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 128 పరుగులు చేసి అద్భుతమైన సెంచరీ సాధించాడు.

పంత్‌కు తోడుగా ధ్రువ్ జురేల్ కూడా దూకుడుగా ఆడాడు. 79 బంతుల్లో 78 పరుగులు సాధించి భారత స్కోరు 700 మార్కును దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్‌లో అన్షుల్ కంబోజ్ 42 బంతుల్లో 38 పరుగులు చేయగా, వాషింగ్టన్ సుందర్ 26 బంతుల్లో 24 పరుగులు చేశాడు. ఆకాష్ దీప్ కేవలం 5 బంతుల్లో రెండు సిక్సర్లతో 13 పరుగులు సాధించగా, జస్ప్రీత్ బుమ్రా 7 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. భారత బ్యాటర్ల ధాటికి న్యూజిలాండ్ బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. స్పిన్నర్ గ్లెన్ ఫిలిప్స్ 24 ఓవర్లలో 154 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. రచిన్ రవీంద్ర 10 ఓవర్లలో 44 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. పేసర్ జాకబ్ డఫీ 33 ఓవర్లు బౌలింగ్ చేసి ఏకంగా 201 పరుగులు ఇచ్చి ఒక వికెట్ మాత్రమే సాధించాడు. మాట్ హెన్రీ 94 పరుగులు, కైల్ జేమీసన్ 88 పరుగులు, నాథన్ స్మిత్ 84 పరుగులు ఇచ్చి ఒక్కో వికెట్ తీశారు. డారిల్ మిచెల్ 6 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చినా వికెట్ దక్కలేదు.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

జూనియర్ సైంటిస్ట్‌గా శర్వానంద్ సందడి..

తుది దశకు చేరుకున్న 'జార్జ్ క్రిష్' షూటింగ్!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్, కామెడీ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రాల స్పెషలిస్ట్ శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'జార్జ్ క్రిష్'. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో, ట్రేడ్ వర్గాల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం షూటింగ్ దాదాపు తుది దశకు చేరుకుంది. వచ్చే వారంతో సినిమా చివరి షెడ్యూల్ పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ చివరి దశలో ఉండగానే, చిత్రబృందం పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా వేగవంతం చేసింది. ఇందులో భాగంగానే ఇటీవల సినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఇక ఈ సినిమాలో శర్వానంద్ పాత్ర చాలా కొత్తగా, వినోదాత్మకంగా ఉండబోతోంది. ఆయన ఇందులో ఒక జూనియర్ సైంటిస్ట్ పాత్రలో కనిపించనున్నారు. శర్వానంద్ పాత్ర చుట్టూ సాగే



డ్రామా, కామెడీ సన్నివేశాలు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్‌లో శర్వానంద్ రెండు భిన్నమైన మతపరమైన లుక్స్‌లో కనిపించి సినిమాపై ఒక్కసారిగా క్యూరియాసిటీని పెంచేశారు. ఈ చిత్రంలో శర్వానంద్ సరసన అందాల భామ మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి మధ్య సాగే లవ్ స్టోరీ చాలా ట్రెండీగా, ఫన్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆకట్టుకునే విధంగా ఉంటుందని తెలుస్తోంది
పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాకు అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర (రామబ్రహ్మం సుంకర) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి కాగానే, సంక్రాంతి సీజన్‌ను టార్గెట్ చేస్తూ ప్రమోషన్ కార్యక్రమాలను హోరెత్తించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న 'జార్జ్ క్రిష్' చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.

జబర్దస్త్ కమెడియన్లు దొరబాబు, రైజింగ్ రాజుకు రోడ్డు ప్రమాదం.. భీమవరం సమీపంలో ఘటన!



ప్రముఖ కామెడీ షో 'జబర్దస్త్' ఆర్టిస్టులు దొరబాబు, రైజింగ్ రాజు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం సమీపంలోని పాలకోడేరు మండలం గోరగనమూడి వద్ద అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. కాకినాడలో జనసేన అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం ముగించుకుని తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే, గోరగనమూడి వద్దకు రాగానే దొరబాబు ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. ప్రమాద సమయంలో కారులో ఉన్న దొరబాబు, రైజింగ్ రాజులకు గాయాలు కాగా, కారు నడుపుతున్న డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. కారులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి హుటాహుటిన భీమవరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పాలకోడేరు పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అతివేగమా లేక నిద్రమత్తు కారణమా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. తమ అభిమాన కమెడియన్లకు ప్రమాదం జరిగిందని తెలియడంతో జబర్దస్త్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తూ, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

రష్మిక మందన్న 'మైసా' లిలీజ్ వాయిదా.. నవంబర్ 27న రావడం లేదని మేకర్స్ ప్రకటన!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మైసా' విడుదల వాయిదా పడింది. ఈ చిత్రాన్ని తొలుత నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. అయితే, తాజాగా ఈ విడుదల తేదీని వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు.
'మైసా' ప్రపంచాన్ని ఎటువంటి రాజీ లేకుండా అత్యుత్తమ నాణ్యతతో, సినిమాకు తగిన గొప్ప అనుభూతిని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ దార్శనికతతో నవంబర్ 27న జరగాల్సిన థియేట్రికల్ రిలీజ్‌ను వాయిదా వేస్తున్నామని, కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని స్పష్టం చేసింది.

వెండితెరపై లక్ష్మణుడి అజ్ఞాత వీరగాథ..

ఆకట్టుకుంటున్న 'ది లక్ష్మణ' ఫస్ట్ లుక్ పోస్టర్!

భారతీయ సినీ రంగంలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. రామాయణ మహాకావ్యంలో శ్రీరాముడికి అండగా నిలిచి, ఎన్నో సాహసాలు చేసిన మహా యోధుడు లక్ష్మణుడి జీవితంలోని వెలుగులోకి రాని విశేషాలను వెండితెరపై ఆవిష్కరించేందుకు 'ది లక్ష్మణ -- అన్‌టోల్డ్ స్టోరీ' పేరుతో ఓ భారీ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి, భారతదేశంలోనే తొలి ఫోటోరియలిస్టిక్ ఏఐ చిత్రంగా ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిస్తు న్నారు. సరికొత్త కథనం, అద్భుతమైన విజువల్స్‌తో రూపొందుతున్న ఈ సినిమా భారతీయ చలనచిత్ర నిర్మాణ రంగంలో ఓ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టను ంది.రామాయణంలో లక్ష్మణుడి పాత్రకున్న ప్రాధాన్యత, ఆయన చేసిన సాహసాలు, త్యాగాలు, అసాధారణ వీరత్వాన్ని



ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త కోణంలో ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. శ్రీమతి మాతా రాజేశ్వరి సమర్పణలో భూమాత ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. ఈ చిత్రానికి పి. రాధాకృష్ణ కథను అందించడంతో పాటు దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. పవన్ మాతా, నితిన్ మాతా నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, బియాండ్ ఎక్స్ స్టూడియో నాపో డాట్ ఎస్ఐ సంస్థలు ఏఐ సాంకేతిక నిర్మాణ బాధ్యతలను చూసుకుంటున్నాయి.ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ తన ఎక్స్ (శ) ఖాతా ద్వారా డిజిటల్‌గా విడుదల చేయగా, మల్కాజిగిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ భౌతికంగా ఆవిష్కరించారు. విడుదలైన పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు చేరువయ్యేలా తెలుగుతో పాటు ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళం, మలయాళం భాషల్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సుశాంత్ స్థానంలో కార్తీక్‌గా మెప్పించిన శ్రీనాథ్ మాగంటి..

'ఈఎన్ఈ రిపీట్'తో అద్భుత విజయం!

టాలీవుడ్ కల్ట్ క్లాసిక్ చిత్రం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' (జుచీజు =వజూమ్) లో కొత్త కార్తీక్‌గా నటుడు శ్రీనాథ్ మాగంటి తన సత్తా చాటుకున్నారు. తొలి భాగంలో సాయి సుశాంత్ రెడ్డి పోషించిన కార్తీక్ పాత్రకు ప్రేక్షకుల్లో విపరీతమైన ఆదరణ ఉంది. అయితే, సుశాంత్ తన కుటుంబ వ్యాపారాలపై దృష్టి సారించేందుకు సినిమాలకు దూరం కావడంతో, దర్శకుడు తరుణ్ భాస్కర్ అనివార్య పరిస్థితుల్లో ఆ పాత్రకు శ్రీనాథ్ మాగంటిని ఎంపిక చేశారు. ఈ ప్రకటన వెలువడినప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత, విమర్శలు మరియు ట్రోలింగ్ ఎదురయ్యాయి.తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో పనిచేయడానికి ఏళ్లుగా ఎదురుచూస్తున్న శ్రీనాథ్, ఈ ఆన్‌లైన్ విమర్శలను ఏమాత్రం పట్టించుకోలేదు. షూటింగ్ మొదటి రోజు తనకు అత్యంత కీలకమైన పరీక్ష అని, ఒకవేళ తన నటన నచ్చకపోతే తన స్థానంలో మరొకరిని తీసుకోవడానికి కూడా చిత్రబృందం సిద్ధంగా ఉందని ఆయన స్వయంగా వెల్లడించారు. పాత పాత్రను గుడ్డిగా అనుకరించకుండా, కార్తీక్ పాత్రలోని భావోద్వేగ కోణాన్ని అర్థం చేసుకుంటూనే, విశ్వక్ సేన్ మరియు అభినవ్ గోమఠంలతో ఉండే స్నేహబంధాన్ని సహజసిద్ధంగా పండించారు.శ్రీనాథ్ ఎంచుకున్న ఈ విధానం



అద్భుతంగా పనిచేసింది. సినిమాలో శివాత్మిక రాజశేఖర్‌తో ఆయన కెమిస్ట్రీ భావోద్వేగ సన్నివేశాలకు ప్రాణం పోసింది. కామెడీ, యాక్షన్ మరియు డ్రామాను ఆయన ఎంతో సునాయాసంగా బ్యాలెన్స్ చేశారు. ట్రైలర్ విడుదలైనప్పుడే మొదలైన ఆసక్తి, ఇప్పుడు సినిమా థియేటర్లలోకి వచ్చాక ప్రశంసల వర్షంగా మారింది. ఒకప్పుడు ట్రోల్ చేసిన వారే ఇప్పుడు ఆయన నటనను మెచ్చుకుంటున్నారు.
ఈ విజయంపై శ్రీనాథ్ స్పందిస్తూ,
"నా నటన సంతృప్తికరంగా లేకపోతే కార్తీక్ పాత్ర కోసం మరో నటుడిని వెతకాలని మేకర్స్ భావించారు.
కానీ ఈరోజు సినిమా విడుదలైంది, అందులో నేను భాగమయ్యాను. అదే నాకు దక్కిన అతిపెద్ద గుర్తింపు" అని ఆనందం వ్యక్తం చేశారు.
గతంలో 'హిట్', 'యానిమల్' వంటి చిత్రాల్లో సహాయక పాత్రల్లో మెరిసిన శ్రీనాథ్, ఎట్టకేలకు తాను ఎదురుచూస్తున్న ప్రధాన పాత్రతో ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారు.

అనిరుధ్, కావ్య గ్రాండ్ రిసెప్షన్.. వేర్వేరుగా వచ్చి జంటను ఆశీర్వదించిన సీఎం విజయ్, సంగీత!



సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్‌ల వివాహ రిసెప్షన్ వేడుక శనివారం చెన్నైలోని ఐటీసీ గ్రాండ్ చోళా హోటల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరైన ఈ వేడుకలో తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర నటుడు విజయ్ మరియు ఆయన భార్య సంగీత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అయితే, ఇటీవల విడాకుల పిటిషన్ ఉపసంహరణ వార్తల నేపథ్యంలో వీరిద్దరూ ఒకే వేడుకకు హాజరైనప్పటికీ, విడివిడిగా రావడం అందరి దృష్టిని ఆకర్షించింది.ముందుగా సంప్రదాయ దుస్తుల్లో వేడుకకు ఒంటరిగా విచ్చేసిన ముఖ్యమంత్రి విజయ్, నూతన వధూవరులు అనిరుధ్, కావ్య మారన్‌లకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. వేదికపై సూపర్ స్టార్ రజనీకాంత్, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్‌లతో విజయ్ ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చారు.ఇక విజయ్ వచ్చి వెళ్లిన కొద్దిసేపటికి ఆయన భార్య సంగీత వేడుకకు విచ్చేశారు. పసుపు రంగు చుడీదార్‌లో ఎంతో ఉత్సాహంగా కనిపించిన సంగీత, వేడుకలో బంధుమిత్రులను పలకరించడంతో పాటు నూతన దంపతులు అనిరుధ్, కావ్య మారన్‌లతో కలిసి చిరునవ్వులతో ఫొటోలు దిగారు. కొద్ది నెలల క్రితం తన కుమారుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమైన సమయంలో కనిపించిన తర్వాత, సంగీత మళ్లీ ఇప్పుడే బహిరంగ వేడుకలో కనిపించడం గమనార్హం.ఈ ఏడాది ఫిబ్రవరిలో విజయ్ నుంచి విడాకులు కోరుతూ సంగీత చెంగల్పట్టు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది.

ఏ 9 ఏళ్ల వయసులో కసబ్‌పై సాక్ష్యం చెప్పే ధైర్యం ఎలా వచ్చింది?.. 26/11 బాధితురాలిని ప్రశ్నించిన షారుఖ్ ఖాన్!



ముంబైలో జరిగిన 'గ్లోబల్ పీస్ ఆనర్స్ 2026' వేదికపై బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్, 26/11 ముంబై ఉగ్రదాడుల బాధితురాలు దేవికా రోటవాన్ మధ్య జరిగిన భావోద్వేగ సంభాషణ అందరినీ కదిలించింది. 2008 ముంబై ఉగ్రదాడుల్లో ప్రాణాలతో బయటపడిన అత్యంత పిన్న వయస్కురాలైన ప్రత్యక్ష సాక్షిగా, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు ఉరిశిక్ష పడటంలో కీలక పాత్ర పోషించిన దేవికా రోటవాన్‌ను నవంబర్ 21న జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ధైర్యసాహసాలకు గాను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ సందర్భంగా వేదికపై దేవికతో మాట్లాడిన షారుఖ్ ఖాన్, కేవలం తొమ్మిదేళ్ల చిన్న వయసులోనే కోర్టుకు వెళ్లి కసబ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పే అంతటి ధైర్యం ఆమెకు ఎలా వచ్చిందని ఆసక్తిగా ప్రశ్నించారు.షారుఖ్ ప్రశ్నకు దేవికా రోటవాన్ స్పందిస్తూ.. ఆనాటి భయానక జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఉగ్రదాడిలో గాయపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత తాము రాజస్థాన్‌లోని తమ స్వగ్రామానికి వెళ్లిపోయామని తెలిపారు. కొంతకాలం తర్వాత ముంబై క్రైమ్ బ్రాంచ్ అధికారుల నుంచి తమకు ఫోన్ వచ్చిందని, కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పగలరా అని అడిగారని చెప్పారు. మా నాన్న ఇద్దరు ఉగ్రవాదులను చూశారు, నేను కసబ్‌ను చూశాను. అందుకే మేము సాక్ష్యం చెప్పడానికి వెంటనే సిద్ధమయ్యాము అని దేవిక వివరించారు.

మహేష్ బాబు సినిమాలో విలన్‌గా నటించడానికైనా రెడీ..

మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా పరిచయమైన అనుపమ పరమేశ్వరన్.. ఆ తర్వాత తెలుగు సినిమాల్లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. సహజమైన నటన, అందమైన చిరునవ్వు, చలాకీ తనంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ కేరళ కుట్టి ప్రస్తుతం విభిన్నమైన కథలు, పాత్రలతో తన కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. తాజాగా టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి అనుపమ చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేష్ బాబు సినిమాలో హీరోయిన్‌గా మాత్రమే కాకుండా విలన్‌గా నటించే అవకాశం వచ్చినా తాను సిద్ధమేనని ఆమె చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది.
ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపమ పరమేశ్వరన్‌ను పలువురు హీరోల గురించి ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మహేష్ బాబును ఒక్క మాటలో వర్ణించమని యాంకర్ అడగగా.. ఆయన చాలా హ్యాండ్సమ్ అని ఏమాత్రం ఆలోచించకుండా సమాధానమిచ్చారు. మహేష్ బాబు అంటే తనకు ఎంతో ఇష్టమని, ఆయన అందం తనను ఎంతగానో ఆకట్టుకుంటుందని అనుపమ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా భవిష్యత్తులో మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం వస్తే పాత్ర విషయంలో ఎలాంటి పరిమితులు పెట్టుకోనని వెల్లడించారు. హీరోయిన్‌గా అవకాశం వచ్చినా, విలన్‌గా నటించే ఛాన్స్ వచ్చినా వెంటనే అంగీకరిస్తానని తన మనసులోని



మాటను బయటపెట్టారు. దీంతో మహేష్ అభిమానులు, అనుపమ అభిమానులు ఈ వ్యాఖ్యలపై ఆసక్తికరంగా స్పందిస్తున్నారు.మహేష్ బాబుకు విలన్‌గా నటిస్తే ఎదురయ్యే సరదా ఇబ్బందిని కూడా అనుపమ వివరించారు. సినిమాలో సన్నివేశం ప్రకారం మహేష్ బాబును కోపంగా, కసిగా చూడాల్సి ఉంటుందని.. కానీ ఆయన అందం ముందు అలా నటించడం తనకు కష్టమవుతుందేమోనని నవ్వుతూ చెప్పారు. మహేష్ బాబు సినిమాలో విలన్‌గా వ్యాఖ్యానించారు.

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224